ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు


సంపుటి : 12 సంచిక : 103 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | శుక్రవారం 19 డిసెంబర్ 2025 | వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :103 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | FRI 19 DECEMBER 2025 | PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## ఆ జిల్లాల్లో నేరాలు ఎందుకు పెరిగాయి?...
# పోలీసింగ్ అంటే భయం ఉండాలి!

- కొన్ని జిల్లాల్లో నేరాలు పెరగడంపై చంద్రబాబు అసంతృప్తి
- శాంతిభద్రతలే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని స్పష్టీకరణ
- రాష్ట్రవ్యాప్తంగా 5.5 శాతం నేరాలు తగ్గాయన్న డీజీపీ
- అన్నమయ్య, నెల్లూరు, గుంటూరు జిల్లాల్లో క్రైమ్ రేట్ పై విశ్లేషణకు ఆదేశం



**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో పోలీసింగ్ అంటే నేరస్థుల్లో భయం కలగాలని, శాంతిభద్రతల విషయంలో ఏమాత్రం ఉపేక్ష వద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కొన్ని జిల్లాల్లో నేరాల సంఖ్య పెరుగుతున్న తీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సులో జిల్లా ఎస్పీలు, కలెక్టర్లతో శాంతిభద్రతలపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో క్రైమ్ రేట్ మొత్తం మీద తగ్గినా, కొన్ని జిల్లాల్లో మాత్రం ఆందోళనకరంగా పెరగడానికి గల కారణాలను క్షుణ్ణంగా విశ్లేషించాలని అధికారులను ఆదేశించారు."అన్నమయ్య, కోనసీమ, నెల్లూరు, గుంటూరు, తిరుపతి జిల్లాల్లో నేరాలు ఎందుకు పెరిగాయో లోతుగా అధ్యయనం చేయాలి. కడప, అల్లూరి, ఏలూరు జిల్లాల్లో ఆస్తి సంబంధిత కేసులు ఎక్కువగా నమోదు కావడానికి కారణాలేమిటి? శాంతిభద్రతల పరిరక్షణే ప్రభుత్వానికి అత్యంత ముఖ్యం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. జిల్లాల మధ్య నేరాల రేటులో ఇంత వ్యత్యాసం ఉండటంపై దృష్టి సారించాలని సూచించారు.
అంతకుముందు, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిపై డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. గతంతో పోలిస్తే రాష్ట్రవ్యాప్తంగా నేరాల రేటు 5.5 శాతం తగ్గిందని, ముఖ్యంగా మహిళలపై నేరాలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని ఆయన వివరించారు. రాష్ట్రంలోని 16 జిల్లాల్లో నేరాలు బాగా తగ్గినప్పటికీ, కొన్ని జిల్లాల్లో వేర్వేరు కారణాలతో క్రైమ్ ట్రెండ్ పెరుగుతోందని తెలిపారు. ఉదాహరణకు, అన్నమయ్య జిల్లాలో వలస కూలీల కారణంగా కొన్ని నేరాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో డిటెక్షన్ రేటు 56 శాతంగా,

వివరాలు 2లో..

# కోటి సంతకాల ప్రతులను గవర్నర్ కు అందజేశాం

- పీపీపీ విధానానికి వ్యతిరేకంగా కోటి సంతకాలు
- గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు అందజేసిన వైఎస్ జగన్
- ఇది దేశ చరిత్రలోనే అతిపెద్ద స్కామ్ అని తీవ్ర ఆరోపణ



**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం దేశ చరిత్రలోనే అతిపెద్ద స్కామ్ అని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ విమర్శించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానాన్ని వ్యతిరేకిస్తూ సేకరించిన కోటి సంతకాల ప్రతులను నేడు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు సమర్పించామని జగన్ వెల్లడించారు.అనంతరం మీడియాతో మాట్లాడిన జగన్, చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తూ, రైతులను మోసం చేస్తూ, ఇప్పుడు పేదల వైద్య విద్యను కూడా దూరం చేయాలని చూస్తోందని ఆరోపించారు. ఒక్కో కాలేజీకి ఏటా రూ.120 కోట్ల జీతాలను ప్రభుత్వమే చెల్లిస్తూ, దాని నిర్వహణను ప్రైవేటుకు అప్పగించడం భారీ కుంభకోణమని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. ఈ ప్రైవేటీకరణ వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షగా మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అంతకుముందు, తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ ముఖ్య నేతలతో జగన్ సమావేశమయ్యారు. కేవలం రెండు నెలల్లో కోటి నాలుగు లక్షలకు పైగా సంతకాలు సేకరించడం చారిత్రాత్మకమని, ఇది ప్రజా ఉద్యమంగా మారిందని పార్టీ శ్రేణులను అభినందించారు. అనంతరం సంతకాల ప్రతులతో కూడిన వాహనాలను జెండా ఊపి లోక్‌భవన్‌కు పంపారు. సుమారు 40 మంది పార్టీ నాయకులతో కలిసి గవర్నర్‌ను కలిసిన జగన్, ప్రజల వ్యతిరేకతను ఆయనకు వివరించారు. ఈ ఉద్యమం ప్రజల నుంచి పుట్టిందని, పేదల హక్కులను కాపాడే వరకు కొనసాగుతుందని వైఎస్సార్‌సీపీ నేతలు స్పష్టం చేశారు.

## ప్రధాని మోదీకి ఒమన్ అత్యున్నత పురస్కారం...
### 29వ అంతర్జాతీయ గౌరవం



- 'ది ఫస్ట్ క్లాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఒమన్'ను ప్రదానం చేసిన సుల్తాన్
- రెండు రోజుల క్రితం ఇథియోపియా నుంచి కూడా అత్యున్నత గౌరవం
- భారత్-ఒమన్ మధ్య కీలక సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం
- ఇరు దేశాల 70 ఏళ్ల దౌత్య సంబంధాలకు గుర్తుగా ఈ పర్యటన

**పెన్ పవర్ డెస్క్:**ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన ఖాతాలో మరో అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని చేర్చుకున్నారు. ఒమన్

వివరాలు 2లో..

## భూవివాదాల్లో నేతల జోక్యం ఉంటోందన్న పవన్...
### ఎట్టిపరిస్థితుల్లోనూ సహించవద్దన్న చంద్రబాబు



- రెండో రోజు కలెక్టర్ల సదస్సులో భూ వివాదాలపై కీలక చర్చ
- 22ఏ భూముల సమస్య పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం ఆదేశం
- విశాఖ భూ దందాల్లో రాజకీయ నేతల జోక్యంపై పవన్ కళ్యాణ్ ప్రస్తావన
- భూ కబ్జాలపై కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్లు, ఎస్పీలకు చంద్రబాబు సూచన
- భూ రికార్డుల డిజిటలైజేషన్, పాస్ పుస్తకాల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని నిర్ణయం

వివరాలు 2లో..

## ప్రధాని మోదీకి ఒమన్ అత్యున్నత పురస్కారం...
### 29వ అంతర్జాతీయ గౌరవం



- 'ది ఫస్ట్ క్లాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఒమన్'ను ప్రదానం చేసిన సుల్తాన్
- రెండు రోజుల క్రితం ఇథియోపియా నుంచి కూడా అత్యున్నత గౌరవం
- భారత్-ఒమన్ మధ్య కీలక సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం
- ఇరు దేశాల 70 ఏళ్ల దౌత్య సంబంధాలకు గుర్తుగా ఈ పర్యటన

వివరాలు 2లో..


## బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం..
# భారత్‌కు పెనుముప్పు:
### షేక్ హసీనా కుమారుడు సాజిబ్

- ఉగ్రవాద శిబిరాలు పుట్టుకు వస్తున్నాయన్న సాజిబ్ వాజేద్
- బంగ్లాలో ఉగ్రచర్యలు భారత్ వంటి దేశాలకు ముప్పేనని వ్యాఖ్య
- లష్కరే తోయిబా కమాండర్లు బహిరంగ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్న సాజిబ్

వివరాలు 2లో..




## ఏపీలో ఐదు జిల్లాలకు ఇంఛార్జ్ ఐఏఎస్‌ల నియామకం



- ఐదు జిల్లాలకు సీనియర్ ఐఏఎస్ అధికారుల నియామకం
- ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడమే లక్ష్యం
- తూర్పు గోదావరి, కాకినాడ, బాపట్ల, సత్యసాయి, నంద్యాల జిల్లాలకు ఇంఛార్జ్‌లు

వివరాలు 2లో..



### ఉపాధి హామీ చట్టం రద్దు..
## కొత్త బిల్లుకు లోక్‌సభ ఆమోదం

- మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్త బిల్లు
- 'వీబీ జీ రామ్ జీ' బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- విపక్షాల తీవ్ర నిరసనల మధ్య మూజువాణి ఓటుతో ఆమోదం

**పెన్ పవర్ డెస్క్:**మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది.

వివరాలు 2లో..

# 'ఆపరేషన్ సిందూర్' మన సత్తా చాటింది...
## వేగంగా, కచ్చితత్వంతో దాడులు చేయగలం

- ఉగ్రశిబిరాల ధ్వంసంలో వాయుసేన వేగం, కచ్చితత్వం అద్భుతమని ప్రశంస
- పాక్ దాడుల యత్నం వేళ ప్రజలు ప్రశాంతంగా ఉన్నారన్న రాజ్ నాథ్
- ఆధునిక యుద్ధాల్లో వైమానిక శక్తిదే నిర్ణయాత్మక పాత్ర అని స్పష్టీకరణ

**పెన్ పవర్ డెస్క్:**'ఆపరేషన్ సిందూర్' సమయంలో.. వేగంగా, అత్యంత ప్రభావవంతంగా స్వల్పకాలిక సైనిక చర్యలు చేపట్టగల సత్తాను భారత్ స్పష్టంగా నిరూపిం చుకుందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. భారత వైమానిక దళం సాంకేతికంగా, కార్యాచరణ పరంగా అత్యంత పటిష్ఠమైన శక్తిగా అవతరించిందని ఆయన



వివరాలు 2లో..

## రష్యా సైన్యంలో 202 మంది భారతీయులు... 26 మంది మృతి

- ఇప్పటివరకు 119 మందిని సురక్షితంగా వెనక్కి తీసుకొచ్చినట్టు వెల్లడి
- మరో 50 మంది విడుదల కోసం రష్యాతో చర్చలు జరుపుతున్నట్టు ప్రకటన
- మరణించిన వారిలో 10 మంది మృతదేహాలను స్వదేశానికి తరలింపు
- మృతుల గుర్తింపు కోసం 18 కుటుంబాల డీఎన్ఏ శాంపిళ్లు రష్యాకు పంపినట్టు వెల్లడి

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# ఈ స్నేహం ఇలా సాగిపోనీ

ఆంధ్రప్రదేశ్ లో బీజేపీకి టీడీపీతో కలసి వెళ్లడం అనివార్యం. వచ్చే ఎన్నికల్లోనూ కలసి వెళ్లడానికే ఎక్కువ మొగ్గు చూపుతుంది. బయట ప్రచారం జరుగుతున్నట్లుగా కూటమిలో విభేదాలు అన్నది అవాస్తవం అని భావించాల్సి ఉంటుంది. ఇటీవల నరేంద్ర మోదీ పార్టీ ఎంపీలతో భేటీ అయినప్పుడు ఏపీకి చెందిన బీజేపీ నేతలతో చేసిన వ్యాఖ్యలు ఇందుకు అద్దం పడుతున్నాయి. ఫలానా వ్యక్తితో కలిసి పనిచేయండని ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటి వరకూ ఎప్పుడూ ఎవరికీ చెప్పినట్టు విన లేదు. కానీ, తొలిసారి ఏపీలోని చంద్రబాబుతో కలిసిముందుకు సాగాలని పార్టీ నాయకులకు తేల్చి చెప్పారు. దాదాపు 25 సంవత్సరాలకు పైగానే ముఖ్యమంత్రిగా, ప్రధాన మంత్రిగా అధికారంలో ఉన్న మోదీ ఇప్పుడు ఇలాంటి నిర్ణయం తీసుకోవడం ఆదిశగా పార్టీనాయకులకు దిశానిర్దేశం చేయడం అంటే ఆనకు స్పష్టమైన నివేదికలు అంది ఉంటాయని భావిస్తున్నారు.

**మొన్నటి ఎన్నికల్లో...**

బీజేపీకి మొన్నటి ఎన్నికల్లోనే ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. అదీ బీజేపీ బలంగా ఉండే ఉత్తరాదిలో బీజేపీ తక్కువ స్థానాలను తెచ్చుకోవడం వల్లనే ప్రతిపక్ష ఇండి కూటమి బలంగా ఆవిర్భవించింది. ఇప్పటికే పదిహేనేళ్లు పాలన గడవడంతో సహజంగా ప్రజల్లో ఉండే అసంతృప్తి తమకు ఇబ్బందికరమవుతుందని భావించిన మోదీ కూటమి పార్టీలను మరింత బలోపేతం చేసే పనిలో పడినట్లు కనిపిస్తుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సార్లు ఏపీకి వచ్చారంటే అందులో భాగంగానే చూడాలి. జగన్ తమతో నేరుగా కలవరు. చంద్రబాబు నేరుగా పొత్తు పెట్టుకుంటారు కాబట్టి ఖచ్చితంగా టీడీపీ, బీజేపీ, జనసేనలు వచ్చే ఎన్నికల్లోనూ కలసి పనిచేస్తాయి.

**దక్షిణాదిన మరింత బలపడాలంటే?**

ఉత్తరాదిలో బలహీనపడినా దక్షిణాదిలో మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్ గఢ్ లలో బీజేపీ బలంగా ఉంది. మూడు చోట్ల అధికారంలో ఉంది. ఇక తెలంగాణలో కొంత బలం పుంజుకుంటే గతం కంటే ఎక్కువ స్థానాలను సాధించవచ్చు. అందుకే తెలంగాణ బీజేపీ నేతలకు క్లాస్ పీకినట్లు వార్తలొచ్చాయి. ఇక కేరళలోనూ తిరువనంతపురం కార్పొరేషన్ ను కైవసం చేసుకోవడం శుభపరిణామం. అలాగే తమిళనాడు ఎన్నికల్లోనూ వచ్చే ఏడాది సత్తా చూపించాలని చూస్తున్నారు. కర్ణాటకలో ఎటూ తమకు బలమైన ఓటు బ్యాంకు ఉంది. అందుకే చంద్రబాబు చేయిని వదిలిపెట్టేందుకు మోదీ సుముఖంగా లేరు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అంతా ట్రాష్ గానే చూడాలి. కూటమితో కలసి నడవటం ఇటు చంద్రబాబుకు, అటు మోదీకి కూడా అవసరమే. 2029 ఎన్నికల్లో కూటమి కలసి పోటీ చేసి మెజారిటీ స్థానాలను సాధించాలన్న లక్ష్యంతోనే మోదీ ఇటువంటి వ్యాఖ్యలు చేసి ఉంటారని అనుకోవాలి.

# భూవివాదాల్లో నేతల జోక్యం ఉంటోందన్న పవన్...

రాష్ట్రంలో ప్రజలను తీవ్రంగా వేధిస్తున్న భూ వివాదాల శాశ్వత పరిష్కారంపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి సారించింది. కలెక్టర్ల సదస్సు రెండో రోజున భూ సంబంధిత అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఈ సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మందిని ఇబ్బందులకు గురిచేస్తున్న 22ఏ భూముల వివాదాలను త్వరితగతిన పరిష్కరించాలని, వచ్చే కలెక్టర్ల సమావేశంలో ఇదే మొదటి అజెండాగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విశాఖపట్నంలోని కొన్ని భూ వివాదాల్లో కొందరు రాజకీయ నాయకుల ప్రమేయం ఉంటోందంటూ తన దృష్టికి వచ్చిన ఫిర్యాదుల గురించి ప్రస్తావించారు. దీనిపై తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, భూ వివాదాల్లో రాజకీయ నాయకుల జోక్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించవద్దని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు గట్టిగా ఆదేశాలు జారీ చేశారు. అలాంటి ఫిర్యాదులు పునరావృతం కాకూడదని, భూ కబ్జాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని, అవసరమైతే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించాలని తేల్చి చెప్పారు. విశాఖ, అనకాపల్లి సహా మరికొన్ని జిల్లాల్లో భూ కబ్జాలు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని అన్నారు.

**గత పాలనలో రికార్డులు అస్తవ్యస్తం**

గత ఐదేళ్ల పాలనలో (2019–24) భూ రికార్డుల వ్యవస్థను పూర్తిగా అస్తవ్యస్తం చేశారని ముఖ్యమంత్రి ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అత్యుత్తమంగా నిర్వహించిన రెవెన్యూ రికార్డులను గందరగోళంలోకి నెట్టారని అన్నారు. ప్రజలకు చెందాల్సిన భూములను దక్కకుండా చేసేందుకు, వాటిని వివాదాల్లోకి నెట్టేందుకు ఉద్దేశపూర్వకంగా 22ఏ జాబితాలో చేర్చారని విమర్శించారు. దీనివల్లే ప్రస్తుతం ప్రజా సమస్యల పరిష్కార వేదికలకు వచ్చే ఫిర్యాదుల్లో అత్యధికం భూ సంబంధిత సమస్యలే ఉంటున్నాయని పేర్కొన్నారు. భూ సమస్యలను వంద శాతం పరిష్కరించి, ప్రజలకు సక్రమంగా డాక్యుమెంట్లు అందించాల్సిన పూర్తి బాధ్యత కలెక్టర్లదేనని పునరుద్ఘాటించారు. ఈ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా జాయింట్ కలెక్టర్లకు బాధ్యతలు అప్పగించాలని సూచించారు.

**రికార్డుల ప్రక్షాళన, డిజిటలైజేషన్‌కు చర్యలు**

భూ రికార్డుల నిర్వహణలో పారదర్శకత తీసుకువచ్చేందుకు అన్ని రిజిస్ట్రేషన్, ఆస్తి పత్రాలను డిజిటలైజేషన్ చేస్తున్నామని సీఎం వివరించారు. లింక్ డాక్యుమెంట్లను కూడా డేటా వేర్‌హౌస్‌లో భద్రపరుస్తున్నట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలను వెంటనే జారీ చేయాలని, ఇకపై ప్రింటింగ్ అయిన చోట నుంచే నేరుగా రైతులకు చేరేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, రిజిస్ట్రేషన్ చేసుకున్న డాక్యుమెంట్లు కూడా నేరుగా యజమానుల ఇళ్లకే చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. 20–30 ఏళ్లుగా ఇళ్లలో నివసిస్తున్న వారికి పొజిషన్ సర్టిఫికెట్లు జారీ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. చివరగా, జిల్లాల వారీగా రెవెన్యూ రాబడులపై దృష్టి సారించాలని, పన్ను ఎగవేతలు, మానిప్యులేషన్ జరగకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రం ఒక్కరోజు కూడా ఆదాయం కోల్పోవడానికి వీల్లేదని స్పష్టం చేశారు. మొత్తంగా, భూ వివాద రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## ప్రధాని మోదీకి ఒమన్ అత్యున్నత పురస్కారం...

# 29వ అంతర్జాతీయ గౌరవం

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన ఖాతాలో మరో అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని చేర్చుకున్నారు. ఒమన్ పర్యటనలో ఉన్న ఆయనకు ఆ దేశ అత్యున్నత పురస్కారమైన 'ది ఫస్ట్ క్లాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఒమన్'ను సుల్తాన్ హైథమ్ బిన్ తారిక్ గురువారం ప్రదానం చేశారు. గతంలో క్వీన్ ఎలిజబెత్, నెల్సన్ మండేలా వంటి ప్రపంచ ప్రఖ్యాత నేతలకు మాత్రమే ఈ పురస్కారం దక్కింది. రెండు రోజుల క్రితమే ఇథియోపియా అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న మోదీకి ఇది 29వ అంతర్జాతీయ గౌరవం కావడం విశేషం.అంతకుముందు, ప్రధాని మోదీ, ఒమన్ సుల్తాన్ హైథమ్ మధ్య మస్కట్‌లోని అల్ బరకా ప్యాలెస్‌లో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఇరు దేశాల మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (%జజుూూ%) కుదరడాన్ని ఇరువురు నేతలు ఒక కీలక మైలురాయిగా అభివర్ణించారు. రక్షణ, భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత వంటి పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పాల్గొన్నారు. భారత్, ఒమన్ మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని మోదీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పర్యటనతో ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడుతుందని నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు. తన పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ 'మైత్రీ పర్వ్' కార్యక్రమంలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. అలాగే, ఇండియా–ఒమన్ బిజినెస్ ఫోరమ్‌లో పాల్గొని, ఒమన్ వ్యాపారవేత్తలు భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు.

# 'ఆపరేషన్ సిందూర్' మన సత్తా చాటింది...

- మొదటి పేజి తరువాయి

కొనియాడారు. ఢిల్లీలో జరిగిన ఎయిర్ ఫోర్స్ కమాండర్ల సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ఆపరేషన్ సమయంలో ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడంలో వాయుసేన చూపిన ధైర్యం, వేగం, కచ్చితత్వాన్ని రాజ్ నాథ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. దాడుల అనంతరం పాకిస్థాన్ బాధ్యతారాహిత్యంగా స్పందించిన తీరును కూడా ఐఏఎఫ్ సమర్థవంతంగా ఎదుర్కొందని తెలిపారు. పాక్ దాడులకు ప్రయత్నించినప్పుడు కూడా భారత ప్రజలు ప్రశాంతంగా తమ పనుల్లో నిమగ్నమవడం మన సైనిక సన్నద్ధతపై వారికున్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు. రష్యా–ఉక్రెయిన్, ఇజ్రాయెల్–హమాస్ వంటి ఇటీవలి అంతర్జాతీయ ఘర్షణలను ప్రస్తావిస్తూ, ఆధునిక యుద్ధాల్లో వాయుసేనదే నిర్ణయాత్మక పాత్ర అని రాజ్ నాథ్ సింగ్ అభిప్రాయపడ్డారు. వేగం, కచ్చితత్వంతో ప్రత్యర్థికి స్పష్టమైన వ్యూహాత్మక సందేశం ఇవ్వడానికి వైమానిక శక్తి ఒక కీలక సాధనంగా మారిందని వివరించారు. 21వ శతాబ్దపు యుద్ధాలు సాంకేతికత, ఆలోచనలపై ఆధారపడి ఉంటాయని, సైబర్ వార్‌ఫేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మానవరహిత వ్యవస్థల ప్రాధాన్యం పెరుగుతోందని తెలిపారు. జాతీయ ఆస్తుల పరిరక్షణకు ప్రధాని మోదీ ప్రకటించిన 'సుదర్శన చక్ర' కీలకమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. దేశీయంగా జెట్ ఇంజన్ల అభివృద్ధిని జాతీయ మిషన్‌గా ప్రకటించామని గుర్తుచేశారు. 'ఆపరేషన్ సిందూర్' త్రివిధ దళాల మధ్య సమన్వయానికి ఒక అద్భుతమైన ఉదాహరణ అని రాజ్ నాథ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, వాయుసేన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఏపీలో ఐదు జిల్లాలకు ఇంఛార్జ్ ఐఏఎస్‌ల నియామకం

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా స్థాయి పాలనను మరింత పటిష్ఠం చేసే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ లక్ష్యాల అమలును వేగవంతం చేసే ఉద్దేశంతో ఐదు జిల్లాలకు సీనియర్ ఐఏఎస్ అధికారులను ఇంఛార్జ్‌లుగా నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

**నియమితులైన అధికారుల వివరాలు:**

తూర్పు గోదావరి జిల్లా ఇంఛార్జ్‌గా జి. వీరపాండియన్
కాకినాడ జిల్లా ఇంఛార్జ్‌గా ప్రసన్న వెంకటేశ్
బాపట్ల జిల్లా ఇంఛార్జ్‌గా మల్లికార్జున్
శ్రీ సత్యసాయి జిల్లా ఇంఛార్జ్‌గా గంధం చంద్రుడు
నంద్యాల జిల్లా ఇంఛార్జ్‌గా సీహెచ్ శ్రీధర్

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను క్షేత్రస్థాయిలో వేగంగా, సమర్థవంతంగా అమలు చేయడమే ఈ నియామకాల ముఖ్య ఉద్దేశమని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఈ అధికారులు తమకు కేటాయించిన జిల్లాల్లో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు తీరును పర్యవేక్షిస్తారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం సాధించడం, ప్రజా సేవల పనితీరును మెరుగుపరచడం వంటి కీలక బాధ్యతలను నిర్వర్తిస్తారు.

ఈ నియామకాల ద్వారా జిల్లాల పరిపాలన మరింత క్రియాశీలంగా మారుతుందని, ప్రభుత్వ విధానాలు ప్రజలకు సకాలంలో చేరతాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

## ఆ జిల్లాల్లో నేరాలు ఎందుకు పెరిగాయి?...

# పోలీసింగ్ అంటే భయం ఉండాలి!

- మొదటి పేజి తరువాయి

రికవరీ రేటు 55 శాతంగా ఉందని తెలిపారు.

ఈ సందర్భంగా విజయవాడ సీపీ రాజశేఖర బాబు మాట్లాడుతూ, టెక్నాలజీ వినియోగంతో నేరాలను అదుపు చేస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్, పశ్చిమగోదావరి సహా ఐదు జిల్లాల్లో సీసీటీవీల అనుసంధానంతో మంచి ఫలితాలు వచ్చాయని చెప్పారు. నగరంలో కమ్యూనిటీ సహకారంతో 10 వేల సీసీ కెమెరాలతో డ్యాష్ బోర్డును ఏర్పాటు చేశామని, ఫేస్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా నిందితులను పట్టుకుంటున్నామని వివరించారు. అయితే, మొత్తం మీద కొన్ని జిల్లాల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం, క్షేత్రస్థాయిలో పరిస్థితులను చక్కదిద్ది, ప్రజలకు భద్రతాభావం కల్పించాలని పోలీసు ఉన్నతాధికారులకు గట్టిగా సూచించారు.

# ఉపాధి హామీ చట్టం రద్దు.. కొత్త బిల్లుకు లోక్‌సభ ఆమోదం

- మొదటి పేజి తరువాయి

'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్–గ్రామీణ్' (వీబీ జీ రామ్ జీ) పేరుతో రూపొందించిన ఈ బిల్లుపై గురువారం సభలో తీవ్ర గందరగోళం నెలకొంది.

ఈ బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పలువురు ఎంపీలు స్పీకర్ పోడియం వద్దకు దూసుకెళ్లారు. కొందరు ప్రతిపక్ష సభ్యులు బిల్లు ప్రతులను చించి సభలో విసిరేశారు. విపక్షాల ఆందోళనలు,

నినాదాల నడుమనే స్పీకర్ ఓటింగ్ నిర్వహించగా.. మూజువాణి ఓటుతో బిల్లు నెగ్గినట్లు ప్రకటించారు. ప్రతిపక్షాల నిరసనలతో సభలో తీవ్ర గందరగోళ పరిస్థితులు ఏర్పడటంతో, స్పీకర్ లోక్‌సభను రేపటికి వాయిదా వేశారు. ఈ కొత్త చట్టం ద్వారా గ్రామీణ ఉపాధి వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం..

# భారత్‌కు పెనుముప్పు: షేక్ హసీనా కుమారుడు సాజిబ్

బంగ్లాదేశ్‌లో ఉగ్రవాద శిక్షణ శిబిరాలు వెలుస్తున్నాయని, అల్‌ఖైదాకు చెందిన వ్యక్తులు అక్కడ చురుగ్గా పనిచేస్తున్నారని ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా కుమారుడు సాజిబ్ వాజేద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బంగ్లాలో ఇలాంటి ఉగ్రచర్యలు భారత్‌కు పెనుముప్పు అని ఆయన హెచ్చరించారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం భారత్‌కు అత్యంత ప్రమాదకరం అని అన్నారు. ప్రజాస్వామ్యాలను అణగదొక్కేలా ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వం విధానాలను అనుసరిస్తోందని ఆరోపించారు. ఇస్లామిక్ పార్టీలకు అధికారం కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. ఈ మార్పు భారత్‌పై ప్రత్యక్ష ప్రభావం చూపనుందని తెలిపారు. లష్కరే తోయిబా కమాండర్లు బహిరంగ కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడుతున్నారని వెల్లడించారు. ఇవన్నీ భారత్‌కు ముప్పేనని, ఇది వాస్తవమని వ్యాఖ్యానించారు. జమాతే ఇస్లామీ వంటి ఇతర ఇస్లామిక్ పార్టీలకు తాత్కాలిక ప్రభుత్వం అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తోందని ఆరోపించారు. అలాంటి శక్తుల ప్రభావంతో బంగ్లాదేశ్‌లో అస్థిరత నెలకొందని అన్నారు. దేశంలోని సగం మంది ఓటర్లను తాత్కాలిక ప్రభుత్వం రద్దు చేస్తోందని ఆరోపించారు. గతంలో ఇస్లామిక్ సంస్థలపై అవామీ లీగ్ పాలనలో విధించిన ఆంక్షలను యూనస్ ప్రభుత్వం సడలించిందని ఆయన అన్నారు. భారత్‌కు వ్యతిరేకంగా ఉన్న పాక్ వంటి దేశాలతో బంగ్లాదేశ్ తాత్కాలిక సర్కారు అంటకాగుతోందని విమర్శించారు. అవామీలీగ్ అధికారంలో ఉన్నప్పుడు భారత తూర్పు సరిహద్దులను ఉగ్రవాదుల నుంచి సురక్షితంగా ఉంచామని గుర్తు చేశారు. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యం తిరిగి రావాలని, ఎన్నికలు స్వేచ్ఛగా జరగాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

# రష్యా సైన్యంలో 202 మంది భారతీయులు... 26 మంది మృతి

రష్యా సైన్యంలో 2022 నుంచి ఇప్పటివరకు 202 మంది భారతీయులు చేరారని, వారిలో 26 మంది మరణించగా, మరో ఏడుగురు గల్లంతయ్యారని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇవాళ రాజ్యసభలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాకేత్ గోఖలే, కాంగ్రెస్ ఎంపీ రణ్‌దీప్ సింగ్ సూర్జేవాలా అడిగిన ప్రశ్నకు కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఈ వివరాలు తెలిపారు.

భారత్ చేపట్టిన దౌత్యపరమైన చర్యల ఫలితంగా ఇప్పటివరకు 119 మందిని రష్యా సైన్యం నుంచి విడిపించి వెనక్కి తీసుకొచ్చినట్లు మంత్రి వివరించారు. మరో 50 మంది భారతీయులు ఇంకా విడుదల కోసం ఎదురుచూస్తున్నారని, వారి భద్రత, సంక్షేమం, వీలైనంత త్వరగా స్వదేశానికి రప్పించేందుకు రష్యా అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని ఆయన తెలిపారు.

యుద్ధంలో మరణించిన 26 మందిలో 10 మంది మృతదేహాలను భారత్‌కు తరలించినట్లు ప్రభుత్వం ధృవీకరించింది. మరో ఇద్దరి అంత్యక్రియలు భారత రాయబార కార్యాలయం సహాయంతో రష్యాలోనే స్థానికంగా పూర్తి చేసినట్లు పేర్కొంది. మరణించిన లేదా గల్లంతైన వారిలో కొందరిని గుర్తించేందుకు, 18 మంది భారతీయుల కుటుంబ సభ్యుల డీఎన్ఏ నమూనాలను రష్యా అధికారులతో పంచుకున్నట్లు మంత్రి తెలిపారు. రష్యాలోని భారత రాయబార కార్యాలయం, సైన్యం నుంచి విడుదలైన వారికి ప్రయాణ పత్రాలు, విమాన టిక్కెట్లు, ఇతర లాజిస్టికల్ మద్దతు అందిస్తోందని ప్రభుత్వం తెలిపింది. ఈ అంశాన్ని ఇరు దేశాల నేతలు, మంత్రులు, ఉన్నతాధికారుల మధ్య జరిగిన పలు సమావేశాల్లో ప్రస్తావించినట్లు చెప్పింది. మిగిలిన భారతీయులందరినీ సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చే వరకు తమ ప్రయత్నాలు కొనసాగుతాయని పార్లమెంటుకు హామీ ఇచ్చింది.

## ప్రధాని మోదీకి ఒమన్ అత్యున్నత పురస్కారం... 29వ అంతర్జాతీయ గౌరవం

- మొదటి పేజి తరువాయి

పర్యటనలో ఉన్న ఆయనకు ఆ దేశ అత్యున్నత పురస్కారమైన 'ది ఫస్ట్ క్లాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఒమన్'ను సుల్తాన్ హైథమ్ బిన్ తారిక్ గురువారం ప్రదానం చేశారు. గతంలో క్వీన్ ఎలిజబెత్, నెల్సన్ మండేలా వంటి ప్రపంచ ప్రఖ్యాత నేతలకు మాత్రమే ఈ పురస్కారం దక్కింది. రెండు రోజుల క్రితమే ఇథియోపియా అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న మోదీకి ఇది 29వ అంతర్జాతీయ గౌరవం కావడం విశేషం. అంతకుముందు, ప్రధాని మోదీ, ఒమన్ సుల్తాన్ హైథమ్ మధ్య మస్కట్‌లోని అల్ బరకా ప్యాలెస్‌లో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఇరు దేశాల మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (%జజుూూ%) కుదరడాన్ని ఇరువురు నేతలు ఒక కీలక మైలురాయిగా అభివర్ణించారు. రక్షణ, భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత వంటి పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పాల్గొన్నారు. భారత్, ఒమన్ మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని మోదీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పర్యటనతో ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడుతుందని నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు. తన పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ 'మైత్రీ పర్వ్' కార్యక్రమంలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. అలాగే, ఇండియా–ఒమన్ బిజినెస్ ఫోరమ్‌లో పాల్గొని, ఒమన్ వ్యాపారవేత్తలు భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు.

# ప్రజల స్వరాన్ని గవర్నర్‌కు చేరవేసే ప్రయత్నం

**కోటి సంతకాల వాహనాల ప్రారంభంలో వైఎస్ జగన్**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 18 :**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల ఉద్య మం కీలక దశకు చేరుకుంది. అన్ని జిల్లాల నుంచి సేకరించిన కోటి సంతకాల పత్రాలను గవర్నర్ గారికి అందజేయేందుకు ఏర్పాటు చేసి న వాహనాలను గురువారం వై.ఎస్. జగన్మోహ న్ రెడ్డి తాడేపల్లిలో జెండా ఊపి ప్రారంభించా రు.అనంతరం కేంద్ర పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రీజనల్ కో-ఆర్డి నేటర్లు, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ సమన్వయకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చ జరిగింది.ఈ సందర్భంగావై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ని విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె. రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పా టు మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమ న్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మళ్ళ విజయప్రసాద్, గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు కూడా పాల్గొన్నారు.మెడికల్ కాలే జీల ప్రైవేటీకరణ వల్ల పేద, మధ్యతరగతి వి ద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని, ప్రభు త్వ వైద్య విద్యను పరిరక్షించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. ప్రజల స్వరాన్ని ప్రతిబింబించే ఈ కోటి సంతకాల ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా ప్రజా మద్దతుతో కొనసాగుతుందని తెలిపారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

# సప్పర్ల రైన్‌గేజ్ వద్ద చిరుతపులి సంచారం నిర్ధారణ




**ధ్రువీకరించిన సీలేరు అటవీ అధికారులు**

**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, డిసెంబర్ 18:**అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతం, ఆంధ్ర - ఒడిశా సరిహద్దులోని సీలేరు అటవీ రేంజ్ పరిధిలో మరోసారి పులి సంచారం కలకలం రేపింది. సీలేరు నుంచి విశాఖపట్నం వెళ్లే అంతర్రాష్ట్ర రహదారిలో దారాలమ్మ తల్లి ఘాట్ రోడ్‌లోని సప్పర్ల రైన్‌గేజ్ వద్ద బుధవారం సాయంత్రం చిరుతపులి రోడ్డు దాటుతున్నట్లు ప్రయాణికులు గుర్తించారు.సీలేరుకు చెందిన ఇద్దరు యువకులు బైక్‌పై ప్రయాణిస్తుండగా నెమ్మదిగా రోడ్డు దాటుతున్న పులిని చూసి సెల్‌ఫోన్‌లో ఫోటో తీసి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తొలుత దీనిని అటవీ అధికారులు తప్పుడు ప్రచారంగా భావించినప్పటికీ, గురువారం సీలేరు రేంజ్ అధికారి వెంకటేశ్వరరావు నేతృత్వంలో అటవీ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అక్కడ పులి కాలి ముద్రలు స్పష్టంగా కనిపించడంతో, అవి చిరుతపులికి చెందినవని నిర్ధారించారు.దీంతో ఫారెస్ట్ సెక్షన్ అధికారి సతీష్‌తో పాటు బేస్ క్యాంప్ సిబ్బంది పులి సంచారం ఉన్న పరిసర గిరిజన గ్రామాలను సందర్శించి ప్రజలను అప్రమత్తం చేశారు. అడవికి వెళ్లే గిరిజనులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, పులి కనిపిస్తే ఎలాంటి దాడులకు పాల్పడకుండా వెంటనే స్థానిక అటవీ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. పులికి హాని కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**గత ఏడాది ఇదే ప్రాంతంలో బెంగాల్ టైగర్**

సీలేరు అటవీ రేంజ్ పరిధిలోని సప్పర్ల ప్రాంతంలో గత ఏడాది జనవరి నెలలో బెంగాల్ టైగర్ రోడ్డు దాటుతున్న దృశ్యాలు బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు కనిపించాయి. అప్పట్లో తీసిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇప్పుడు అదే ప్రాంతంలో మళ్లీ పులి సంచారం కనిపించడంతో ఈ అటవీ ప్రాంతంలో పులుల ఉనికి ఉన్నట్లు అటవీ అధికారులు నిర్ధారణకు వచ్చారు.

## మాకు నచ్చే టైమ్ పాఠశాలకు వెళ్తాము వస్తాము అంటున్న కివర్ల,

# బొంగిజ ఉపాధ్యాయుల పనితీరు

అనంతగిరి డిసెంబర్18. పెన్ పవర్ సమయపాలన పాటించని ఉపాధ్యాయులు అనంతగిరి మండలం చీడి వలస, కివర్ల బొంగిజ, పాఠశాలల ఉపాధ్యాయులు సమయపాలన పాటించటం లేదు బుధవారం చీడి వలస పాఠశాల పూర్తిగా మూతపడిపోయింది, పిల్లలు గడ్డలంట, పొలాల్లో, రోడ్లపై ఆడుకునే పరిస్థితి ఎదురైంది, కివర్ల ఉపాధ్యాయుడు వ్యక్తిగతంగా సెలవు పెట్టడంతో బాషా వాలటీర్ కు ఆరోగ్యం బాగా పోవడంతో మూడు రోజుల నుంచి పాఠశాలలో అందుబాటులో లేనట్లు అక్కడి పాఠశాల ఆయాలు తెలిపారు. మూడు రోజుల నుంచి పాఠశాల ఏ ఉపాధ్యాయుడు నడుపుతున్నాడో తెలియని పరిస్థితి బుధవారం కివర్ల పాఠశాలలో ఏ ఉపాధ్యాయులు లేనటువంటి పరిస్థితి ఏర్పడింది. పిల్లలు కూడా పాఠశాల ఆవరణలో, క్లాస్ రూ ములలో గాని లేనటువంటి పరిస్థితి ఎదురైంది, ఆయాలకు అడిగితే పొంతనలేని సమాధానాలు తెలిపారు. బొంగిజ పాఠశాలకు మధ్యాహ్నం నుంచే తాళం వేసి ఉంది. ఉపాధ్యాయుడు వ్యక్తిగత పర్మిషన్తో బయటకి వెళ్లగా పాఠశాల చూసుకునే నాధుడు లేకపోవడంతో పాఠశాలకు తాళం వేసి దర్శనమిచ్చింది, ఉపాధ్యాయులు ఎవరూ లేకపోవడంతో పాఠశాల చిన్నారులు ఊళ్ళలో చెట్లంట కొండలంట పొలాలంట ఆడుతూ దర్శనమిచ్చారు. కనీసం పాఠశాలలో బోర్డులపై తేదీలు కూడా వేయలేని పరిస్థితి బుధవారం నాడు దర్శనమిచ్చింది మారుమూల గ్రామాలు కావడంతో పాఠశాలకు ఏ సమయంలో వెళుతున్నారో, ఏ సమయంలో వస్తున్నారో వాళ్ల ఇష్టాష్టారాజ్యంగా చేసుకుంటున్నారు. ఈ పాఠశాల ఉపాధ్యాయులు వీరికి ఆఫ్లైన్ ఈ హాజరు కావడంతో ఒక ఏరియా అంటూ ఏర్పరచుకొని అందుబాటులో ఉన్న ఏరియాను ఈ హాజర్ గా ఏర్పరచుకొని, ఈ హాజరు తీసుకున్న తర్వాత వీరికి నచ్చిన




సమయానికి పాఠశాలకు వెళ్లి త్వరగా ముగించుకొని భాష వాలంటర్ కి బాధ్యతలు అప్పజెప్పి వీరు కిందకు దిగిపోతున్నారు. వారు వెళ్ళిన వెంటనే బాషా వాలంటీర్లు స్కూల్ తాళాలు వేసి వాళ్ళ సొంత పనులలో నిమగ్నం అయిపోతున్నారు . ఈ ఉపాధ్యాయులంతా విధులు నిర్వహిస్తున్న గ్రామాలలో కొంతమంది పెద్దలతో, యువతతో స్నేహం బాగా ఏర్పరచుకొని, సెలవు పెట్టారు. ఇప్పుడే వెళ్లారు, ఉపాధ్యాయుడు రోజు వస్తున్నాడు, మా ఉపాధ్యాయుడు చాలా మంచోడు అని చెప్పించడం కుడా జరుగుతుంది. విద్యాశాఖ అధికారులు ఇటువంటి పాఠశాలలు గుర్తించి విజిట్లు చేస్తే ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు పాఠశాల సమయపాలన పాటించడం జరుగుతుందని కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు తెలుపుతున్నారు . బుధవారం నాడు పాఠశాల పనితీరు పైన పేర్కొన్న పాఠశాల సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కొంతమంది చిన్నారులు తల్లిదండ్రులు తెలుపుతున్నారు. దీనిపై అనంతగిరి మండలం విద్యాశాఖ రెండవ ఎం.ఈ.వో బి.బి నాగేశ్వరరావు అందించిన వివరాలు ఈ పాఠశాలలు పర్యటించి ఎంక్వయిరీ చేసి తదుపరి నిర్ణయం తప్పనిసరిగా తీసుకుంటామని ఆయన తెలిపారు

# సైబర్ నేరాలకు దూరంగా ఉండాలి.

**సైబర్ క్రైమ్ సీఐ వెంకటరమణ, అరకు సీఐ. హిమగిరి.**



**అరకులోయ పెన్ పవర్ 18:**అల్లూరి సీతారామరాజు జిల్లా శ్రీ ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు జిల్లా సైబర్ క్రైమ్ సీఐ వెంకటరమణ అరకు సీఐ ఎల్ హిమగిరి ఎస్టీ జోసెఫ్ కళాశాల అరకులో సైబర్ నేరాల గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి సిఐ మాట్లాడుతూ
సైబర్ నేరాలకు దూరంగా ఉంది సైబర్ నేరాల గురించి జరుగుతున్న మోసాల గురించి మీ తల్లిదండ్రులకు గ్రామస్తులకు తెలియజేయాలని సూచించారు.. సైబర్ నెరగాళ్లు మీ ఐడి పాస్వర్డ్ ఎలా హ్యాంగ్ చేస్తారో తెలుసుకోవాలి కమిషన్ ఆశ చూపిస్తారు కేసుల్లో ఇరికిస్తారు
అలర్ట్ ఏ ఐ తో నయా మోసం వీటిని నమ్మి మోసపోవద్దు అప్రమత్తంగా ఉండండి
ఆన్లైన్ ట్రేడింగ్ గురించి నకిలీ కస్టమర్ కేర్ నంబర్లు గురించి టెలిగ్రామ్ వాట్సాప్ లో టాస్క్ పేరుతో జరిగే ఇన్వెస్టమెంట్ మోసాలతో జాగ్రత్త ఇంస్టాగ్రామ్ లో ఫాల్ యూట్యూబ్లో లైకులు కొడితే డబ్బులు ఇస్తాం అంటూ సైబర్ నేరగాళ్లు ఆశ చూపించి మోసాలు చేస్తున్నారు అధిక మొత్తంతో డబ్బులు పెట్టక మోసగాళ్లు మిమ్మల్ని బ్లాక్ చేస్తారు అధిక లాభాలు అంటే ఆశపడి పెట్టుబడులు పెట్టి మోసపోకండి ఎవరైనా సైబర్ మోసలకు మోసపోయిన వెంటనే సైబర్ ఫిర్యాదుల కోసం కాల్ చేయండి 1930 కి అని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిస్టర్ బిందు కరస్పాండెంట్ సిస్టర్ రూబీ సిబ్బంది శ్రీను వెంకట్రావు కృష్ణారావు లవకుశ అలాగే పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# దొడ్డికొండ - 2లో ఘనంగా సెమీ క్రిస్మస్ క్యారెల్ పార్టీ

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 18:**అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్తవీధి మండలం, దామనాపల్లి పంచాయతీ పరిధిలోని దొడ్డికొండ - 2 గ్రామంలో సెమీ క్రిస్మస్‌ను పురస్కరించుకొని గురువారం సాయంకాలం ఘనంగా క్యారెల్ పార్టీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాస్టర్ ఎం. మోషే సారధ్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభు యేసుక్రీస్తు జన్మదినాన్ని స్మరించుకుంటూ క్రిస్మస్ గీతాలు ఆలపించగా, దింసా నృత్యాలతో కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఎం. ఇమ్మానియేల్, పాస్టర్ నాని బాబు, పాస్టర్ దేవరాజు సహా పలువురు పాస్టర్లు పాల్గొని ప్రభు యేసుక్రీస్తు ప్రేమ, శాంతి సందేశాలను విశ్వాసులకు తెలియజేశారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గ్రీవెన్స్ వేదికగా ప్రజాసమస్యలు



**గంటా సమీక్ష, కొండ్రు మురళీ వినతి**

**బిమిలి, పెన్ పవర్, డిసెంబర్ 18 :**భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురు వారం మధురవాడ జోనల్ కార్యాల యంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమం ప్రజాసమస్య లతో ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి రాజాం ఎమ్మెల్యే కొండ్రు మురళీ మోహన్ హాజ రుకావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.పీఎం పాలెంలో ఉన్న బాబా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నా లజీ అండ్ సైన్సెస్ (బిట్స్) కళాశాల సమీపంలో ఉన్న స్మశానం కారణంగా విద్యార్థులు తీవ్ర ఇ బ్బందులు ఎదుర్కొంటున్నారని కొండ్రు మురళీ ఎమ్మెల్యే గంటా దృష్టికి తీసుకువచ్చారు. స్మశా నానికి ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించి, స్మశానాన్ని ప్రత్యామ్నాయ స్థలానికి మార్చే అవకాశాలను అధ్యయనం చేయాలని అధికారులను గంటా శ్రీనివాసరావు ఆదేశించా రు.అలాగే ఎండాడ, మధురవాడ తదితర ప్రాం తాల్లో బడ్డీలు తొలగించడంతో గత 20 ఏళ్లుగా ఉపాధి పొందుతున్న చిరు వ్యాపారులు రోడ్డున పడిన పరిస్థితిని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసు కువచ్చారు. ఈ విషయంలో మానవతా దృక్ప థంతో పరిష్కారం చూపాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.గ్రీవెన్స్‌లో డ్రెయిన్లు, రోడ్ల నిర్మాణం, స్మశానాల అభివృద్ధి, తాగునీటి సమ స్యకు శాశ్వత పరిష్కారం వంటి పలు సమస్యల ను వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ప్రస్తావిం చారు. వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని గంటా శ్రీనివాసరావు సంబంధిత అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, చిక్కాల విజయ్ బాబు, కార్పొరేటర్లు లొడగల అప్పారావు, పిల్లా మం గమ్మ, మొల్లి హేమలత, పి.వి. నరసింహం, జీవీఎంసీ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ మహిళా మాతోట మాక్స్ సొసైటీ 6వ మహాజన సభసమావేశాలు




**సీఈవో నెల్లూరు వెంకట సత్యనారాయణ**

**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్18:-**చింతపల్లి లో శ్రీ మహిళా మాతోట మాక్స్ సొసైటీ 6వ మహాజన సభ సమావేశాలు గురువారం జరిగినవి సభలోపదివేల మంది సభ్యత్వం లక్ష్యంగా కృషి చేస్తున్నామని శ్రీ మహిళా మాతోట మాక్స్ సొసైటీ సీఈవో నెల్లూరు వెంకట సత్యనారాయణ అన్నారు, గిరిజన వికాస్ స్వచ్ఛంద సేవా సంస్థ తోడ్పాటుతో ఏర్పాటు అయిన తమ సంస్థలో ఇప్పటివరకు 6000 మంది మహిళలు సభ్యులుగా జాయిన్ అయ్యారని తెలిపారు వీరందరూ ప్రతినెల పొదుపు చేసుకుంటూ వాళ్ళ అవసరాలకు అప్పులు తీసుకుంటున్నారని పేర్కొన్నారు, చింతపల్లి జి కే వీది జి మాడుగుల మండలాల్లో తమ సంస్థ పనిచేస్తుందని త్వర లో పదివేల మంది మహిళలను సభ్యులుగా చేర్చుకోవాలని లక్ష్యంతో పనిచేస్తున్నా మన్నారు అదేవిధంగా నెలకు యాభై లక్షల వరకు సభ్యులకు రుణాలుఅందిస్తున్నామన్నారు వచ్చి ఏడాది నుండి కోటి రూపాయలు వరకు రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తమ సభ్యులకు వివరించారు అనంతరం చైర్ పర్సన్ లోచల శారదా మాట్లాడుతూ సభ్యుల అవసరాలు మేరకు గతంలో 50000 వరకు ఇచ్చే లోన్లు లక్ష రూపాయల వరకు ఇస్తున్నామని ఇకనుంచి వచ్చే యాభై వేల రూపాయల వరకు పెంచినట్టు తెలిపారు,ఈ సంస్థ మేనేజర్ జల్లి బాబురావు మాట్లాడుతూ తమ సంస్థపై నమ్మకంతో ప్రతి నెల పొదుపు చేసుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.చింతపల్లిలో సంస్థకు సొంత బిల్డింగ్ నిర్మాణం చేపట్టామని తొందర్లో పూర్తిచేసుకుని వచ్చే ఏడాది నుంచి అక్కడి నుండే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సభ్యులు గమనించారు.ఈ కార్యక్రమంలో లక్కోజు వెంకటసుబ్బారావు సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్స్ అచ్చిబాబు అరుణ తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి సీఎం సహాయ నిధి అందజేత చేయూత



**గాజువాక పెన్ పవర్ , డిసెంబర్ 18:** తీవ్ర అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పిల్లా సతీష్ కు 3.00000 లక్షల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కును గాజువాక శాసనసభ్యుడు , ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అందజేశారు.

గాజువాక నియోజవర్గం 66వ వార్డు బీసీ రోడ్లో నివసిస్తున్న పిల్ల సతీష్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి వారి ఆరోగ్యం మెరుగుపడాలని కోరుతూ వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మూడు లక్షల రూపాయలు చెక్కును గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల నూతన భవన నిర్మాణం పరిశీలించిన సర్పంచ్.

- భవన నిర్మాణంలో నాణ్యత పరిమాణాలు పాటించండి.
- నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు.



**హుకుంపేట పెన్ పవర్ డిసెంబర్ 18** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం హుకుంపేట పంచాయతీ దాలిగుమ్మడి గ్రామంలో సమగ్ర శిక్ష అభియాన్ సెంట్రల్ గవర్నమెంట్ స్కీమ్ ద్వారా దాదాపు 13 లక్షల రూపాయలతో మండల్ పరిషత్ ప్రైమరీ పాఠశాల నిర్మాణం పనులను ప్రారంభించడం జరిగింది. ఈ నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ సమీడ వెంకట పూర్ణిమ మరియు ఎంపీటీసీ కొమ్మా రమా పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పూర్ణిమ మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని, సాధ్యమైనంత త్వరగా నిర్మాణ పనులను పూర్తి చేయాలని,ఆమె భవన నిర్మాణ కాంట్రాక్టర్ను కోరారు. ఈ స్కూల్ సిదిలావస్థ కు చేరుకున్న కారణం గా స్కూల్ కోసం చాలా మంది అధికారులు ను గతం లో కలిసాము అని, మా హయంలోనే ఈ స్కూలు మంజూరవడం మాకు ఎంతో ఆనందించదగ్గ విషయం అని సర్పంచ్, ఎంపీటీసీ అన్నారు. ఈ కార్యక్రమం సర్పంచ్ సమిడ. పూర్ణిమ, ఎంపీటీసీ రమ, హుకుంపేట మండల్ అధ్యక్షులు పాంగి అనిల్, టీచర్స్ సుంక్రి బొంజన్న, కూడా శకుంతల, స్కూల్ చైర్మన్ సోవ్వేరి. కృష్ణ కాంత్, కాంట్రాక్టర్ వంతాల రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్న మాటను మర్చిపోయారా..?

- ఆదివాసీ గిరిజన సంఘం.
- పసుపు కిలో రూ:200 గిట్టుబాటు ధర కల్పించాలి
- పసుపు రైతులకు ఉచితంగా పసుపు ప్రాసెసింగ్ యూనిట్లు పంపిణీ చేయాలీ
- ఉపాధి హామీ చట్టాన్ని బలహీన పర్చడాన్ని ఖండించండీ
- ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్



**హుకుంపేట పెన్ పవర్ డిసెంబర్ 18 :**అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర, మండల కార్యదర్శి టి క్రిష్ణరావు జీకే మండ పంచాయతీ గడ్డిమర్రి గ్రామంలో ఆదివాసులు పండిస్తున్న పసుపు పంటలను పరిశీలించారు. అనంతరం విలేకరులతో

మాట్లాడుతూ ఆదివాసి ప్రాంతంలో పండిస్తున్న ఏజెన్సీ బంగారం పసుపు కిలో రూ200 కొనుగోలు చేస్తే తప్పా రైతులకు గిట్టుబాటు రాదన్నారు.ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతులకు ప్రభుత్వం ప్రాసెసింగ్ యూనిట్లు పంపిణీ చేయాలని అన్నారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం ఉపాధిహామీ చట్టాన్ని ఎత్తివేసి ఉపాధిహామీ పథకంగా మార్చడాన్ని ఆదివాసి గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తోంది అన్నారు

ఉపాధి హామీ చట్టాన్ని పార్లమెంట్ సమావేశంలో సవరించి,వాటిని ఒక పథకంగా మార్చడాన్ని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటి తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.

ఉపాధి హామీ పథకానికి కేంద్రం వాటా తగ్గించుకుని రాష్ట్ర వాటాలు 40 శాతానికి పెంచి ఉపాధి హామీ పథకన్నీ ఎత్తివేయాలని కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వ ప్రయత్నాన్ని ప్రజలు అడ్డుకోవాలని వారు పిలుపునిచ్చారు.

ఉపాధి హామీ చట్టం తొలగిస్తే ఏజెన్సీ ప్రాంతాల్లో ఉపాధి లేక వలసలు పెరుగుతుంది అన్నారు.తద్వారా గంజాయి తదితర మాదక ద్రవ్యాల విక్రయాలు కూడ పెరిగే ప్రమాదం ఉందని వారు అన్నారు ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన చట్టాలైన జివో నంబర్ 3 తదితర హక్కులు తొలగించడంతో ఆదివాసీ ప్రజలకు నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఉపాధి హామీ చట్టం రక్షణకు పోరాటం చెయ్యాలని పిలిపిస్తుంది ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి టి. కృష్ణారావు పాల్గొన్నారు పసుపు రైతులు పాల్గొన్నారు.

# మండల కేంద్రానికి ఏమైంది?

- సచివాలయాల్లో రేషనేలైజేషన్ పేరుతో పలు పోస్టులను తొలగించబడుతున్నాయి.
- ప్రజల వద్దకే వెళ్లి సేవలు అందించాలనే భావంతో సచివాలయాలు ఏర్పాటు చేసిన.మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి.
- గుమ్మలక్ష్మీపురం గ్రామ సర్పంచ్ బొత్తాడ గౌరీ శంకర్.




**గుమ్మలక్ష్మీపురం డిసెంబర్ 18.పెన్ పవర్.**మహాత్మా గాంధీ కలలు కన్నట్టుగా పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు అనే ఆదర్శంతో గ్రామ సచివాలయ వ్యవస్థను గత ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేయడం జరిగింది.ఇప్పుడు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని బొత్తాడ గౌరీ శంకర్ గురువారం నాడు పత్రిక విలేకరులతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు.ఈ మేరకు గౌరీ శంకర్ మాట్లాడుతూ.ప్రతి పేదవాడు తన అవసరాల కోసం మండల కార్యాలయాల చుట,ప్రభుత్వ పథకాలు మరియు సేవలు తన గ్రామంలోనే అందాలన్నది ఆ మహానుభావుని ఆశయమని ఆ దిశగానే ఒకప్పుడు పరిపాలన కొనసాగింది.అయితే,ప్రస్తుతం మండల కేంద్రంగా ఉన్న గుమ్మలక్ష్మీపురం గ్రామంలో సచివాలయ వ్యవస్థ నిర్వీర్యమవుతోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.రేషనేలైజేషన్ పేరుతో పలు పోస్టులు తొలగించబడ్డాయి.మిగిలిన పోస్టుల్లో కూడా ఇన్‌చార్జ్ పేరుతో సిబ్బందిని పక్క గ్రామాలకు విధుల్లో నియమించడం జరుగుతుందని.డిజిటల్ అసిస్టెంట్
వెల్ఫేర్ అసిస్టెంట్
ఏఎన్ఎం ఇంజనీరింగ్ అసిస్టెంట్,ఈ పోస్టుకూ ఇన్‌చార్జ్ విధులు,ఏఎన్ఎం ఆసుపత్రి (సబ్ సెంటర్) విధుల్లో ఉండటం వల్ల సచివాలయంలో అందుబాటులో ఉండటం లేదు.ఏదైనా సర్వే పనులు వచ్చినప్పుడు డిజిటల్ అసిస్టెంట్,వెల్ఫేర్ అసిస్టెంట్ కూడా బయటకు వెళ్లాల్సి వస్తే సచివాలయం పూర్తిగా మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని.రైతులకు అండగా నిలవాల్సిన అగ్రికల్చర్ అసిస్టెంట్ లేరు.పిల్లలు,మహిళల సంరక్షణ కోసం ఉండాల్సిన మహిళా పోలీస్ పోస్టు లేదు.పంచాయితీ వ్యవస్థకు మూలస్తంభమైన పంచాయితీ కార్యదర్శి (డీడీఓ)ఇన్‌చార్జ్ విధుల్లోనే ఉన్నారు.రెవెన్యూ సేవలు కూడా పరిమితంగానే ఉన్నాయి.వీఆర్వో ఇన్‌చార్జ్‌గా మాత్రమే వ్యవహరిస్తున్నారు.మరీ ముఖ్యంగా ప్రజాస్వామ్యానికి కీలకమైన బీఎల్వోలు కూడా లేని పరిస్థితి నెలకొందని.ఈ పరిస్థితులన్నింటిని గమనిస్తే,మండల కేంద్రంగా ఉన్న గుమ్మలక్ష్మీపురం గ్రామంలో సచివాలయ వ్యవస్థ ఏ స్థాయిలో ఉందో స్పష్టంగా అర్థమవుతుంది.కావున,స్థానిక పెద్దలు,ప్రజాప్రతినిధులు ఈ సమస్యను గుర్తించి,సంబంధిత పై అధికారుల దృష్టికి తీసుకెళ్లే విధంగా కృషి చేయాలని మనవి చేస్తున్నాము. సర్పంచ్ బొత్తాడు గౌరీ శంకర్ అన్నారు.

## ఏలుగురాతిబందలో కానిస్టేబుల్‌గా ఎంపికైన లకే బాబురావుకు ఘన స్వాగతం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 18:**ఇటీవల కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సాధించిన లకే బాబురావుకు ఆయన స్వగ్రామమైన ఏలుగురాతిబండలో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామం నుంచి మొట్టమొదటిగా ప్రభుత్వ ఉద్యోగం సాధించిన వ్యక్తిగా బాబురావు స్వగ్రామానికి రావడంతో గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,రాష్ట్ర హోం మంత్రి అనిత బాబురావును ప్రశంసించినట్లు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే, బాబురావు కృషి ఫలితంగా తన గ్రామమైన ఏలుగురాతిబందకు రూ.3 కోట్ల 90 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి మంజూరు లభించడం విశేషంగా నిలిచింది. బాబురావు స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా ఆయన తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, యువతీ యువకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కలిసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఫోటోలకు గ్రామస్తులు ప్రేమాభిషేకం చేశారు.గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న బాబురావుపై గ్రామస్తులు గర్వం వ్యక్తం చేస్తూ, ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దేవరపల్లి సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు, బిజెపి మండల అధ్యక్షులు కాకూరు శేఖర్, బిజెపి నాయకులు రేమేలపాల్, లకే రాము, టిడిపి నాయకులు రాంబాబు, ముక్కలి మహేష్, భారత ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మొట్టడం రాజు బాబు, పేసా మండల కోశాధికారి లకే రామచంద్రుడు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టులో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

- ముంచంగిపుట్టు ఇమ్మానుయేలు పాస్టర్ వెల్ఫర్ అసోసియేషన్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్ 18.**మండలంలోని హెూలీ గ్రౌండ్ లో ఇమ్మానుయేల్ పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐక్య క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాస్టర్ కే మోహన్ అధ్యక్షతన ముందుగా క్రీస్తు యేసు జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించారు. క్రీస్తు జన్మదిన గీతాలను ఆలపించారు. ఫెలోషిప్ ఐక్య క్రిస్మస్ వేడుకలో ముఖ్య అతిథిగా బ్రదర్ శ్రీ శైలము పాల్గొని వాక్యోపదేశం చేశారు. ఈ సందర్భంగా దేవుని సేవకులు శ్రీశైలము మాట్లాడుతూ.. క్రిస్మస్ పండుగకు ఎంతో మహత్తరమైన ఆధ్యాత్మిక అర్థం ఉందని, రెండువేల సంవత్సరాల క్రితం ఏసుక్రీస్తు లోకాన మానవాళికి రక్షకుడిగా జన్మించాడన్నారు. క్రీస్తు అందించిన ప్రేమ, క్షమా, దయ సేవ వంటి గుణాలను మనమందరం ఆచరించాలన్నారు. క్రిస్మస్ సందర్భంగా మనమందరం మనసులోని ద్వేషాన్ని తొలగించి ప్రేమ క్షమా దయా గుణాలు కలిగి ఉండాలన్నారు. దేవుని ప్రేమలో సమాజం పట్ల బాధ్యత కలిగి జీవించాలని, ఐక్యతగా ఉండాలని సూచించారు. క్రిస్టమస్ అనేది మానవ హృదయాలలో పవిత్రతను నింపే పండుగ అని చెడు, ద్వేషం, కోపం విసర్జించాలన్నారు. ఈ కార్యక్రమంలో అరకు నియోజకవర్గం పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు మోజస్, పెదబయలు మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు ఎన్ వైకుంఠం, టిడిపి మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు ఆదాము, కార్యదర్శి జగన్నాదం, ఫెలోషిప్ పాస్టర్లు అర్జున్, ప్రసాద్, సుభాష్, బర్నబాస్, జాన్, మహేంద్ర, భూపన్న, ఆనంద్రావు, మండల వ్యాప్తంగా క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## పిపిపి విధానంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ, పాడేరు మెడికల్ కళాశాలలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన .



సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ

**పాడేరు, పెన్ పవర్, డిసెంబర్: 18:**రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు పిపిపి విధానాన్ని జివో నెం: 590, 107 108లు రద్దు చేయాలని కోరుతూ ఈరోజు పాడేరు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ: ప్రభుత్వ నూతన వైద్య కళాశాలల్లో పబ్లిక్–ప్రైవేట్ పార్ట్నర్షిప్ (పిపిపి) విధానాన్ని అమలు చేయాలని చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అత్యంత ప్రమాదకరమైనది. ఈ విధానం సామాజిక న్యాయం, విద్యార్థుల హక్కులు, ఉపాధి భద్రత, పేద, మధ్యతరగతి వర్గాల భవిష్యత్తుపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలు చూపుతుంది. ఇది రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలకు విరుద్ధమై, సామాజిక వర్గాల అభ్యున్నతికి భంగం కలిగించే చర్య. రాష్ట్రంలోని 10 నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేటీకరించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం జీవో నంబర్ 590ని జారీ చేయడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఇది కేవలం వైద్య విద్య వెనుక ఉన్న సామాజిక లక్ష్యాన్ని కాకుండా, ఆ విద్యకు అనుబంధమైన ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందే పేద ప్రజల వైద్య సేవలకు కూడా దూరం కలిగిస్తుంది. ప్రభుత్వ రంగంలోని స్థిరమైన ఉద్యోగ అవకాశాలు నిరుద్యోగ యువతకి అందకుండా పోతాయి. ప్రజల ఆరోగ్య హక్కులు, ప్రభుత్వ వైద్య విద్యా వ్యవస్థలు విచ్ఛిన్నమవుతాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 9న రాష్ట్ర ప్రభుత్వం జివో నెం: 590 విడుదల చేయడం ద్వారా మార్కాపురం, మదనపల్లి, ఆదోని, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం పాడేరు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను పిపిపి పరిధిలోకి తీసుకురావడం దుర్మార్గం.

గత వైసిపి ప్రభుత్వం కొత్తగా 17 వైద్య కళాశాలల ఏర్పాటుతో రాష్ట్రంలో వైద్య సీట్ల సంఖ్య పెరుగుతుందని, వేలాది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆశించడం జరిగింది. కాని గత ప్రభుత్వం జివో నెం: 107, 108లు తీసుకొచ్చి సెల్ఫ్ ఫైనాన్స్ ద్వారా ఆయా మెడికల్ కాలేజీలలో సీట్లను భర్తీ చేయాలని నిర్ణయించింది. జివో నెం: 107, 108 రద్దు చేయాలని వామపక్ష, విద్యార్థి, యువజన సంఘాలు తీవ్రంగా ఉద్యమించాయి. యాజమాన్య కోటా సీటుకు రూ.12 లక్షలు, ఎన్ఆర్ కోటా సీటుకు రూ.20 లక్షలు వసూలు చేస్తున్నారంటూ ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం, జనసేన పార్టీలు తీవ్రంగా విమర్శించాయి. కాని అధికారం చేపట్టాక అదే కూటమి పార్టీలు జివోలు 107, 108ను రద్దు చేయకపోగా వైద్య విద్యను పిపిపి విధానంలో పూర్తిగా ప్రైవేటుకు అప్పగించేందుకు నిర్ణయం తీసుకోవడం అన్యాయం.

మెడికల్ కాలేజీల పిపిపి విధానం వలన ప్రభుత్వ భూములు, భవనాలు, వసతులు, కాలేజీల ఆసుపత్రులు దాదాపు 60 ఏళ్లపాటు ప్రైవేటు సంస్థల చేతులల్లోకి వెళ్ళిపోతాయి. మొత్తం 1,500 సీట్లు త్వరగా అందుబాటులోకి వస్తాయని, అందులో 75 శాతం సీట్లు కన్వీనర్ కోటా కింద పేదలకు లభిస్తాయని ప్రభుత్వం చెబుతున్నా, 25 శాతం యాజమాన్య కోటా సీట్లను (375 సీట్లు) ఒకొక్కటి రూ.50 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు విక్రయించే అవకాశం ఉంది. దీంతో పేద, మధ్యతరగతి వర్గాలకి వైద్య విద్య అందని ద్రాక్షగా మారడమేగాక వైద్యవిద్యలో నాణ్యత, పారదర్శకత లోపించే ప్రమాదముంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో 70 శాతం పడకలు ఉచిత వైద్యసేవల కోసం అందుబాటులో ఉంటాయని ప్రభుత్వం చెబుతున్నా, మిగిలిన 30 శాతం చెల్లింపు పడకల కారణంగా అత్యవసర పరిస్థితులలో పేదలకు చికిత్స అవకాశాలు తగ్గే ప్రమాదముంది. ప్రజలకు ఆరోగ్య సేవ లోపిస్తుంది. పేద, రిజర్వేషన్ వర్గాలకు వైద్య విద్య సీట్లు అందకుండా పోతాయి. ఇది ప్రభుత్వ ఉద్యోగ భద్రతను, రిజర్వేషన్ హక్కులను బలహీనపరచడమే.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభిప్రాయాన్ని గౌరవించి జివో నెం: 590 తక్షణమే ఉపసంహరించాలి. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జివోలు 107, 108లను రద్దుచేయాలి. నూతన వైద్య కళాశాలలను పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే నిర్మించి, నిర్వహించాలి. వాటిని శాశ్వత ప్రభుత్వ, ప్రజా ఆస్తులుగా నిలిపి, పేద ప్రజల వైద్య విద్య హక్కును, సామాజిక న్యాయాన్ని, భవిష్యత్ తరాల అవకాశాలను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

ఈ నేపథ్యంలో వైద్యవిద్యను ప్రైవేటు శక్తుల కబంధ హస్తాల నుండి కాపాడుకునేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నిరంతరం పోరాటం చేస్తుందని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు కూడ రాధాకృష్ణ, పెట్ల పోతురాజు, సింహాచలం, ఉల్లి సూరిబాబు, అమర్, దేవుళ్ళు తదితరులు పాల్గొన్నారు.
అభివందనములతో...

## ఉజ్వల డెంటల్ హాస్పిటల్లో రక్తదాన శిబిరంకు విశేషస్పందన




**నర్సీపట్నం, పెన్ పవర్ (డిశెంబర్ 18) :**
లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉజ్వల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంకు విశేష స్పందన లభించింది. ఈ శిబిరాన్ని లయన్స్ క్లబ్ గవర్నర్ దస్త్రాల రాఘవేంద్రరావు ప్రారంభించారు. వివిధ విద్యాసంస్థల నుండి విద్యార్థులు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సతీష్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇన్ని సంవత్సరాలుగా రక్తదాన శిబిరాలకు సహకరిస్తున్న పట్టణ ప్రముఖుల అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ దఫా ఆతిథ్యమిచ్చిన ఉజ్వల మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉజ్వల మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ వైద్యులు కె.రవికుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం రక్తదాన శిబిరాల ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ఎన్నో అత్యవసర కేసులలో సమయానికి రక్తం అందక ఎంతోమంది చనిపోతున్నారని, ఈ శిబిరాల వల్ల ఎన్నో ప్రాణాలు నిలబడే అవకాశం ఉందని ఆశాబావం వ్యక్తం చేశారు. ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన వారందరికీ తమ హాస్పిటల్ లో ఫ్రీ చెకప్ ను అందిస్తున్నామన్నారు. ఈ శిబిరాన్ని నిర్వహించిన లయన్స్ క్లబ్ వారికి, పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ శిబిరంలో వందమందికి పైగా రక్తదానం చేసినట్లు క్లబ్ సభ్యులు తెలిపారు.

## నేడు జీకే వీధి గ్రామపంచాయితీ విభజనపై గ్రామసభ

**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, డిసెంబర్ 18:**జీకే వీధి గ్రామపంచాయితీని విభజించి నూతన పంచాయతీలుగా ఏర్పాటు చేయుటకు సంబంధించి గ్రామసభను నేడు(శుక్రవారం) ఉదయం 10.30 గంటలకు జీకే వీధి పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి కిట్లంగి బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ గ్రామసభను స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించనుండగా, పంచాయతీ విభజనకు సంబంధించిన అంశాలపై చర్చించి గ్రామస్తుల అభిప్రాయాలను సేకరించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, పేసా సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు తప్పనిసరిగా హాజరై గ్రామాభివృద్ధికి సహకరించాలని పంచాయతీ కార్యదర్శి కోరారు.ఈ సమాచారం అందరికీ చేరకపోవచ్చని, కావున గ్రామసభ వివరాలను మరింత మంది గ్రామస్తులకు తెలియజేసి, పెద్ద సంఖ్యలో పాల్గొనేలా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# భీమిలి నియోజకవర్గ రూ.150 కోట్లతో అభివృద్ధి పర్వం

★ సాగర్ నగర్‌లో రూ.2.5 కోట్లతో నైట్ ఫుడ్ కోర్టు ఏర్పాటు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 18 :**జీవీఎంసీ 8వ వార్డు పరిధిలోని ఎండాడ, రుషి కొండ, సాగర్ నగర్, వైఎల్పీ లే అవుట్, పాత మధురవాడ తదితర ప్రాంతాల్లో ప్రతిపాదించిన అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం శంకుస్థాపన చేశారు. రూ.7.74 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ పను ల్లో రూ.4.28 కోట్లతో తొమ్మిది రోడ్ల అభివృద్ధి, రూ.1 కోట్లతో నాలుగు డ్రెయిన్లు, రూ.38 లక్ష లతో రెండు పార్కులు, రూ.1.60 కోట్లతో రెండు శ్మశానవాటికల ఏర్పాటు, అలాగే రూ.46 లక్ష లతో చెరువు అభివృద్ధి పనులు ఉన్నాయి.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గంలోని తొమ్మిది జీవీఎంసీ వార్డుల్లో రూ.150 కోట్లకు పైగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. కేవలం నవంబరు నెలలోనే రూ.25 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని చెప్పారు. మధురవాడకు రూ.500 కోట్లతో మంచినీటి ప్రాజెక్టు, రూ.465 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్టు పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని వెల్లడించారు.సాగర్ నగర్ బీచ్ బ్యూటిఫికేషన్ కోసం రూ.16 కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టు డిజైన్ చేశామని, అలాగే సాగర్ నగర్‌లోనే రూ.2.5 కోట్లతో నైట్ ఫుడ్ కోర్టు ఏ ర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయని ఆయన అన్నారు.మధురవాడ ఐటీ రంగానికి కేరాఫ్ అడ్రస్‌గా మారనుందని పేర్కొన్న గంటా, కాగ్నిజెంట్, సత్వా, ఫ్లూయాంట్ గ్రిడ్, ఇమాజినేటివ్ తదితర తొమ్మిది ఐటీ, ఐటీ ఆధారిత సంస్థలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఇటీవల శంకుస్థాపనలు చేశారని తెలిపారు. త్వరలోనే ఇన్ఫోసిస్, యాక్సెంచర్ పూర్తి స్థాయి భవనాలకు కూడా శంకుస్థాపన జరగనున్నట్లు చెప్పారు. ఈ ఐటీ సంస్థలు పూర్తిగా అంద

## కేజీహెచ్‌లో నర్సుల క్రిస్మస్ సేవా కార్యక్రమం

పేద, అనాథ రోగులకు దుప్పట్ల పంపిణీ



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 18 :**కింగ్ జార్జ్ ఆసుపత్రిలో పనిచేస్తున్న నర్సింగ్ సిబ్బంది క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని సేవా భావాన్ని చాటారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిరుపేద రోగులు, సేవా వార్డులో ఉన్న అనాథ రోగులకు నర్సులు దుప్పట్లు పంపి ణీ చేశారు.ఈ సేవా కార్యక్రమం కేజీహెచ్ సూప రింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి ఆధ్వర్యంలో నిర్వ హించబడింది. కార్యక్రమంలో డిప్యూటీ సూప రింటెండెంట్ రాధాకృష్ణ , డాక్టర్ శ్రీహరి, సీ.ఎస్ ఆర్‌ఓ, గ్రేడ్%–%1 నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మావతి పాల్గొన్నారు.అలాగే ఏపీ గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్ విశాఖపట్నం జిల్లా అధ్య క్షులు భవాని, జిల్లా కార్యదర్శి వరలక్ష్మి సహా కేజీహెచ్ నర్సింగ్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొ ని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
క్రిస్మస్ పండుగ సందర్భంగా నర్సులు చేపట్టిన ఈ మానవతా సేవ రోగుల్లో ఆనందం, కృతజ్ఞతా భావాన్ని కలిగించింది.

## ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 ఆధ్వర్యంలో అక్షరాస్యత ప్రాధాన్యత , విద్యుత్ ఉపయోగం,

మంచినీటి లభ్యత వినియోగించు విధానాలపై అవగాహన కార్యక్రమం.




**పాడేరు, పెన్ పవర్, డిసెంబర్ 18:**ఈరోజు స్థానిక చింతలవీధి పంచాయతీ నందు గవర్నమెంట్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ ఎస్ ఎస్ యూనిట్ –3 ఆధ్వర్యంలో అక్షరాస్య తా ప్రాధాన్యత, విద్యుత్ ఉపయోగం, మంచినీటి లభ్యతా వినియోగించు విధానాలపై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వి. రమేష్ బాబు పాల్గొని మాట్లాడు తూ చింతలవీధి గ్రామ ప్రజలు అందరూ అక్షరాశ్యత పై అవగాహన కలిగి వుండాలని, విద్యుత్ విని యోగంలో జాగ్రత్త గా వాడుకోవాలని, మంచినీటి ని తేరు పట్టుకోవాలని, వేడిచేసుకొని తాగాలని చూచించారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయని శ్రీమతి సుమిత్ర పాసల్గొన్నారు.50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనాన్ని సందర్శించిన వైసీపీ నేతలు

**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 18.**విజయవాడలో ఉన్న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు గురువారం సందర్శించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ వనంలో పర్యటించి అంబేద్కర్ జీవితానికి సంబంధించి అక్కడ పొందుపరిచిన విషయాలను చూచి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, గోపాలపురం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తానేటి వనిత, ఆ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా, మాజీ శాసనసభ్యులు కొవ్వూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తలారి వెంకట్రావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతి నిధి జూపూడి ప్రభాకర్ రావు, గోపాలపురం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలగా శ్రీరామమూర్తి తదితరులు ఉన్నారు.

## 18వ అఖిల భారత మహాసభలకు విరాళాలు సేకరణ

సిఐటియు అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్



**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 18:–** చింతపల్లి మండల కేంద్రంలో సిఐటియు 18వ అఖిలభారత మహాసభలు పురస్కరించుకొని ప్రతి దుకాణం నుండి తోచినంత విరాళాలు సేకరించారు ఎంతోకాలం పేదలకు మోసం చేయలేరు ఎర్రజెండే ఈ దేశానికి దిక్కు చూసి అని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు, బోనంగి చిన్నయ్య పడాల్ అభివర్ణించారు, ఈ సందర్భంగా చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ ఈ దేశంలో 99 శాతం పేదలు ఒక్క శాతమే ధనికులు ఉన్నారని ఆ ఒక్క శాతం మంది కోసమే దేశంలో పరిపాలిస్తున్న పార్టీలు ప్రభుత్వాలు నాయకులు నూటికి 99 శాతం ఉన్న పేదలను ఎన్నికల భ్రమలో పెట్టి పరిపాలిస్తున్నాయని అది ఎంతో కాలం కొనసాగదని పేదలు తెలుసుకున్నంతవరకే అబద్ధాలు సాగుతాయని తెలుసుకొనే పరిస్థితి వస్తే తిరుగుబాటు ఎవరు ఆపలేదని ప్రపంచ దేశాలు సూచిస్తున్నాయని అన్నారు, ఈ దేశంలో నిరుద్యోగం తారస్థాయికి చేరిందని ఉపాధి లేక నిరుద్యోగులు ఏ చిన్న అవకాశం వచ్చినా చదువుకునే చదువుకి పరిమితం లేకుండా పనిచేస్తున్నారని మండిపడ్డారు, మరో ప్రక్క ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటుకరణతో తీవ్రంగా నిరుద్యోగం ఏర్పడుతుందని నరేంద్ర మోడీ ప్రభుత్వంలో ప్రభుత్వ రంగ సంస్థలన్నీ నిర్వీర్యం చేస్తున్నారని ఉద్యోగులు పోయి వేల కుటుంబాలు రోడ్డు మీద పడుతున్నాయని స్టీల్ ప్లాంట్ లో కాంటాక్ట్ కార్మికులకి 4,000 మందికి తొలగింపు దుర్మార్గం కాదా అని ప్రశ్నించారు, ఇప్పుడు నూటికి 80 శాతం మంది ఉన్నా మన దేశంలో వ్యవసాయ కార్మికులు రైతులు పట్టణ పొట్టి 2005లో కమ్యూనిస్టుల బలంతో సాధించిన జాతీయ ఉపాధి చట్టాన్ని రద్దుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పందుతుందని దీంతో లక్షలాది కుటుంబాలు పంటలు పండని భూములు, అసలు భూమి లేని కుటుంబాలు ఎంతోమంది సంవత్సరానికి 100 రోజులు ఉపాధి పనులు చేసుకుంటూ తమ జీవితాలను గడుపుతున్నారని మండిపడ్డారు, దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఒక శాతం ఉన్న టాటా బిర్లా అంబానీ ఆదానిలకు మాత్రమే పనిచేసి నూటికి 99 శాతం ఉన్న కార్మికులు పేదలు, రైతులు వ్యవసాయ కార్మికులు పొట్టన కొడుతున్నారని ఉపాధి లేక నిరుద్యోగం పెరిగి ఈ తిరుగుబాటు ప్రభుత్వాలను కూల్చే పరిస్థితి వస్తే ఎవరు ఆపలేరని ప్రపంచ దేశాలు సూచిస్తున్నాయని, బంగ్లాదేశ్, శ్రీలంక, జమ్మూ కాశ్మీర్, లాంటి దేశాలు ఉదాహరణగా చెప్పుకోవచ్చునని అన్నారు, అంతవరకు ఎర్రజెండా ప్రజలందరినీ కదిలించి పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు, డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు జరిగే సిఐటియు కార్మిక అఖిలభారత మహాసభలు జయప్రదానికై ప్రజలు కార్మికులు తమ వంతు సహకారాలు అందించాలని అభిప్రాయపడ్డారు, ఈ కార్యక్రమంలో సిఐటి సిఐటి మండల కన్వీనర్య మండల కన్వీనర్, మోరి వెంకటగిరి, పాంగి ధనుంజయ్, నాగేశ్వరరావు, వెంకట్, అప్పారావు భీమరావు తదితరులు.

## కనకమహాలక్ష్మి అమ్మవారి చివరి గురువారం పూజల్లో

★ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్,పద్మజ దంపతుల ప్రత్యేక సేవలు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 18 :**శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మా సోత్సవాల్లో భాగంగా చివరి గురువారం పూజా కార్యక్రమాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బుధవారం అర్ధరాత్రి 12 గంట లకు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, పద్మజ దంపతులు భక్తిశ్రద్ధ లతో పాల్గొన్నారు.అమ్మవారి అంతరాలయంలో ఎమ్మెల్యే దంపతులు పంచామృతాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ పండితులు వేద ఆశీర్వచనాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, మార్గశిర మాసోత్సవాలను ఘనంగా నిర్వహించామని, చివరి వారంలో భక్తుల సంఖ్య అధికంగా ఉండనున్న నేపథ్యం లో వారి సౌకర్యార్థం మరిన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శోభారాణి ఈ. రమణ, ఏఈఓ రాజేంద్ర, ఆనంద్ కుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ జైళ్లలో ఉన్న మత్స్యకారులను తక్షణమే విడుదల చేయాలి

వైసీపీ నేత వాసుపల్లి జానకి రామ్ డిమాండ్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 18 :**బంగ్లాదేశ్ కోస్ట్ గార్డ్ అదుపులో ఉన్న మత్స్యకా రులను తక్షణమే విడుదల చేయాలని వైసీపీ నేత వాసుపల్లి జానకి రామ్ కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలను డిమాండ్ చేశారు. రెండు నెలలుగా మత్స్యకారులు జైళ్లలోనే ఉండిపోవడం దారు ణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అక్టోబర్ 20న మత్స్యకారులు చేపల వేట కోసం బోటు లో వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు బంగ్లాదే శ్ జలాల్లోకి ప్రవేశించడంతో అక్కడి కోస్ట్ గార్డ్ వారిని అరెస్టు చేసి జైలుకు తరలించిందని తెలి పారు. కూటమి ప్రభుత్వ నేతలు ఇచ్చిన హామీ లు ఇప్పటివరకు అమలుకాకపోవడం బాధాకర మన్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పాకి స్తాన్ జైళ్లలో ఉన్న మత్స్యకారులను విజయ వంతంగా విడుదల చేయించామని గుర్తు చేసిన వాసుపల్లి జానకి రామ్, ప్రస్తుతం కేంద్ర ప్రభు త్వం, కూటమి ప్రభుత్వం మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. బంగ్లా దేశ్‌లో ఉద్రిక్త పరిస్థితులు ఉన్నప్పటికీ కేంద్రం స్పందించకపోవడం అన్యాయమన్నారు.
కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా ఈ విషయంలో చొరవ చూపడం లేదని ఆరోపించా రు. మత్స్యకారుల విడుదల కోసం తాను గతం లో 2018లో పాకిస్తాన్‌కు, 2019లో బంగ్లాదే శ్‌కు వెళ్లినట్టు తెలిపారు. అవసరమైతే మళ్లీ బంగ్లాదేశ్ వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు.
మత్స్యకారుల విడుదల కోసం కనీసం లాయర్ ను కూడా నియమించలేని ప్రభుత్వాలు అసమ ర్థతను చాటుకుంటున్నాయని మండిపడ్డారు. దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివా స్ కూడా ఈ అంశాన్ని పట్టించుకోవడం లేదని విమర్శించారు. అరెస్టైన వారిలో ఉత్తరాంధ్రకు చెందిన 9 మంది మత్స్యకారులు ఉన్నారని చెప్పారు.
ఈ విషయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యా ణ్ స్పందించి మత్స్యకారులకు తగిన సహకారం అందించాలని కోరారు.ఈ మీడియా సమావేశం లో గుంటూ దానయ్య, అర్జిల్లా హారి, పుక్కల్లా ప్రకాష్ పాల్గొన్నారు.




## సిరిబాల గ్రామంలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 18:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయతీ పరిధిలోని సిరిబాల గ్రామంలో స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ కూటమి నాయకుల సమక్షంలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో వీధి దీపాల ఏర్పాటు కార్యక్రమాన్ని కూడా చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి మండల అధ్యక్షులు పొత్తురు కొండబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మరియు టిడిపి మండల అధ్యక్షులు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా రోడ్లు, వీధి దీపాల ఏర్పాటు ద్వారా ప్రజలకు మరింత సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భూపతి, జనసేన పార్టీ నాయకులు రఘువంశీ, మధు, వైయస్సార్ పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు వనపల రాజేష్, వైసీపీ నాయకులు అరడ సత్తిబాబు, గంగరాజు, లొంజ గణపతి, జానకిరామ్, వార్డు సభ్యులు రఘునాథ్, పేసా సభ్యులు మోహన్,కోటి గ్రామస్తులు బంగారు రాజు, సుదర్శన్‌తో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.గ్రామాభివృద్ధికి సహకరించిన ప్రజాప్రతినిధులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## జీకే వీధి ఎంపీడీవో కార్యాలయంలో పేసా చట్టంపై శిక్షణా తరగతులు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 18:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పేసా చట్టం మరియు సంబంధిత నిబంధనలపై శిక్షణా తరగతులను జీకే వీధి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రమణబాబు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఈ నెల 18వ తేదీన ఎంపీపీలు, జడ్పిటిసి, ఎంపిటిసి సభ్యులు మరియు సర్పంచులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. అలాగే 19వ తేదీన పంచాయితీ అభివృద్ధి అధికారులకు, గ్రామ సచివాలయ సిబ్బందికి మరియు లైన్ డిపార్ట్మెంట్ అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.ఇక 20వ తేదీన గ్రామపంచాయతీ సిబ్బంది మరియు పంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా 22వ తేదీ (సోమవారం) పేసా గ్రామసభ ఉపాధ్యక్షులు మరియు కార్యదర్శులకు శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రమణబాబు తెలిపారు.పేసా చట్టం అమలుపై అవగాహన పెంపొందించడం, గ్రామ స్వయంప్రభుత్వ వ్యవస్థను బలోపేతం చేయడమే ఈ శిక్షణల ముఖ్య ఉద్దేశమని ఆయన వెల్లడించారు.

## భారత జనతా పార్టీ విశాఖ బిజెపి ఎస్సీ మోర్చా




**విశాఖ పెన్ పవర్ డిసెంబర్ 18:**నూతనంగా పదాధికారులుగా విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శగా బాధ్యతలు చేపట్టిన మత్తాన కిరణ్ ని అధికార పూర్వకంగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ ఉత్తర నియోజకవర్గం ఎం ఎల్ ఏ బి జె పి పార్టీ ఫ్లోర్ లీడర్ పి . విష్ణుకుమార్ రాజు రాష్ట్ర బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు పనతల సురేష్ బిజెపి జిల్లా అధ్యక్షులు ఎం ఎం ఎన్ పరశురామరాజు బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు ములకలపల్లి ప్రకాష్ మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షులు గనిరెడ్డి రాకేష్ చంద్ర కోడూరు సంజీవ రావు చొక్కాకుల రాంబాబు బీజేపీ ఉపాధ్యక్షురాలు కణితి విజయలక్ష్మీ మరియు పార్టీ సీనియర్ నాయకులు అందరు నియమించడం జరిగినది. గత 12 సంవత్సరాల నుండి వార్డు స్థాయి నుండి మండల ప్రధాన కార్యదర్శిగా భాద్యతలు చేసి, పార్టీలో మంచి గుర్తింపుతో పార్టీ నేతల నిర్ణయం ప్రకారం పార్టీకి విధేయుడుగా ఉటానని ఇచ్చిన పదవికి బాధ్యతగా పార్టీని ముందుకి నడిపిస్థానని సామాజిక సేవలో తన వంతు సేవ చేస్తూ నరేద్ర మోడీ నాయకత్వంలో అన్ని మోర్చలు కలసి ప్రతి ఒక్క పౌరుడు దేశ సేవలో ఉండే విధంగా భారతీయ జనతా పార్టీలో చేరి గ్రామం దగ్గర నుండి దేశాన్నే భవిష్యత్తులో మరింత అభివృద్ధి పదంలో నడిపించుకోవాలని అది మన అందరి భాద్యతగా చూసుకోవాలని మత్తాన కిరణ్ చెప్పడం జరిగింది.

## మన్యం ఆరాధ్య దేవత శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకున్న

★ అలహాబాద్ హైకోర్టు జడ్జి

★ మానిష్ కుమార్ నిగమ్



**పాడేరు, పెన్ పవర్, డిసెంబర్ 18:**మన్యం ఆరాధ్య దేవత పాడేరు శ్రీమోదకొండమ్మ అమ్మవారిని అలహాబాద్ హైకోర్టు జడ్జి మనీష్ కుమార్ నిగమ్ కుటుంబ సభ్యులతో గురువారం దర్శించుకున్నారు.ఆలయానికి వచ్చిన వారికి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు నాయుడు, కమిటీ సభ్యులు హరి, రామకృష్ణ, ప్రసాద్ నాయుడు, బోనంగి రమణ, ఘన స్వాగతం పలికారు.ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ప్రత్యేక జ్ఞాపక అందజేసి ఆలయ మర్యాదలు చేశారు.

# జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ వీసీకి హాజరైన డిఆర్ఓ, జిల్లా అధికారులు



**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 18:**రాష్ట్ర ప్రభుత్వం గురువారం అమరావతి రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన అన్ని జిల్లాల కలెక్టర్ల 5వ సమావేశాన్ని కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావు జిల్లా అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పంచాయతీ అధికారి వి.రవి కుమార్,జిల్లా ఉపాధి అధికారి జి. శ్రీనివాసు, సీపీవో పి. త్రినాథ్, డిప్యూటీ చీఫ్ ఇన్ ఫ్యాక్టరీస్ శంకర్రావు, డ్వామా కార్యాలయ అధికారి విజయ్ భాస్కర్, జిల్లా పరిషత్ ఏవో ఎం. బుజ్జిబాబు, జిల్లా అటవీ, వైద్య ఆరోగ్యం, కమర్షియల్ టాక్స్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డైమండ్స్ లయన్స్ రీడింగ్ యాక్షన్ ప్రోగ్రాం స్ఫూర్తి దాయకం.

విద్యార్థులకు అండగా డైమండ్స్ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 18..**స్థానిక గరల్స్ హైస్కులు లో తాడేపల్లిగూడెం డైమండ్స్ లయన్స్ క్లబ్ డైరెక్టర్ లయన్ ఇంద్ర వాణి ఆధ్వర్యంలో లయన్స్ రీడింగ్ యాక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు. అతిధులుగా లయన్స్ జిల్లాపూర్వపు గవర్నర్ లయన్ గట్టిం మాణిక్యాల రావు డిస్ట్రిక్ డైరెక్టర్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు పాల్గొన్నారు. విద్యార్థుల కు 316జి జిల్లా లయన్స్ టీం అందించినపుస్తకాలు అందించారు. లయన్ గట్టిం మాణిక్యాలరావు మాట్లాడుతూ విద్యార్థుల కు

చదవడంపై అవగాహన. అక్షరాస్యతను మెరుగుపరచడం గ్రూప్ డిస్కర్షన్. నూతన విషయాలు గమనించడం ద్వారా విజ్ఞానం పెంచుకోవడం లక్ష్యంగా లయన్స్ క్లబ్ పిల్లల కోసం పుస్తకాలు అందిస్తూ లైబ్రరీ అభివృద్ధి చేస్తుంది అని, బ్రెయిలీ అక్షరాస్యతకు మద్దతు ఇవ్వడం, , విద్యా వనరులను పెంచే విధంగా లయన్స్ జిల్లా 316జి కృషి చేస్తుంది అన్నారు. లయన్స్ జిల్లా డైరెక్టర్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల చదివే వేగాన్ని, అవగాహనను పెంచేందుకు ఉద్దేశించిన క్లాస్‌రూమ్ యాక్షన్ రీసెర్చ్ తరగతి గదిలో పరిశోధన కి ఉపయోగ పడేలా రీడింగ్ యాక్షన్ ప్రోగ్రాం ని జిల్లా గవర్నర్ లయన్ ఎన్.వివి యస్ పాపారావు నాయుడు ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు.

ఈ బుక్స్ విద్యార్థుల కి అందించి పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం పొందే విధంగా ఉపాధ్యాయులు సహకరించాలన్నారు.

లయన్ ఇంద్ర వాణి విద్యార్థుల తో వేమన శతకాలు. శ్లోకాలు వల్లి వేయించారు..జాతీయ గీతాలు పడుతూ కార్యక్రమం ముగించారు ఈ కార్యక్రమం లో లయన్స్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# నూతనంగా పునర్ నిర్మిస్తున్న స్విమ్మింగ్ పూల్ కి 50 వేలు విరాళం.

★ ఎమ్మెల్యే కి అందజేసిన ఆరుగొలను గ్రామానికి చెందిన శ్రీ నూకల బుల్లియ్య వారి కుమార్తె డా. శ్రీమతి దుర్గ, పడాల మధు దంపతులు.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 18.** తాడేపల్లిగూడెం ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ తాడేపల్లిగూడెం నియోజకవర్గం అభివృద్ధికి వారు చేస్తున్న కృషికి

చేదోడు వాదోడుగా తమ వంతు సహాయ సహకారాలు అందించాలనే ఉద్దేశంతో ఆరుగొలను గ్రామానికి చెందిన నూకల వెంకటరత్నం (బుల్లియ్య) వారి కుమార్తె ఎన్ వి ఆర్ ఎమర్జెన్సీ హాస్పిటల్ డా. శ్రీమతి దుర్గ, పడాల మధు లచే

తాడేపల్లిగూడెం పట్టణంలో నూతనంగా పునర్ నిర్మిస్తున్న స్విమ్మింగ్ పూల్ అభివృద్ధి పనులు నిమిత్తం 50 వేల రూపాయల విరాళాన్ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులకు బొలిశెట్టి శ్రీనివాస్ కి అందించారు. తాడేపల్లిగూడెం అభివృద్ధి కి తన వంతు సహకారం అందించిన నుకాల బులియ్య కుటుంబం ని అభినందించారు.

# నాటి గిరిజన వికాస్ డ్రాప్ అవుట్ విద్యార్థి నేడు పోలీస్ కానిస్టేబుల్

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 18:**ఒకప్పుడు చదువును మానేసి డ్రాప్ అవుట్ అయిన విద్యార్థి భాస్కర్, క ృషి మరియు పట్టుదల ఇటీవల జరిగిన పోలీస్ కానిస్టేబుల్ పోటీల్లో విజయం సాధించి స్వయంగా ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు.భాస్కర్ గిరిజన వికాస్ స్వఛ్ఛంద సేవా సంస్థ ద్వారా తన విద్యాభ్యాసాన్ని పునరారంభించారు. 2003 నుంచి 2012 వరకు జీకే వీధి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రెసిడెన్షియల్ స్కూల్ ద్వారా, చదువును మధ్యలో మానేసిన విద్యార్థులను గుర్తించి వారిని ఒక సంవత్సరం పాటు శిక్షణ ఇచ్చి ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో చేర్చే విధంగా విద్యాబుద్ధులు పాఠ్య విధానం నిర్వహించారు.భాస్కర్ కూడా దేవరపల్లి పంచాయతీ పరిధి, ఏలుగు రాతి బంధ గ్రామానికి చెందిన విద్యార్థి. 2011 -- 12లో ఏడో తరగతిలో చేర్చిన తరువాత, ఒక సంవత్సరం పూర్తిచేసి మండలంలోని పెదవలస హైస్కూల్లో కొనసాగించారు. అక్కడి నుంచి ఆయన డిగ్రీ పూర్తి చేసి, క్రమంగా పోలీస్ కానిస్టేబుల్ నియామకానికి అర్హత సాధించారు.మార్కూల గ్రామం నుంచి వచ్చిన భాస్కర్ తన పట్టుదల, క ృషి ద్వారా ప్రతిబంధకాలను అధిగమించి లక్ష్య సాధనంలో విజయం సాధించడం, చిన్నల్లా చిన్న అవకాశం కూడా సరైన మార్గదర్శకత్వంతో ఉపయోగించుకుంటే పెద్ద విజయాలను సాధించవచ్చని నిరూపిస్తుంది.గిరిజన వికాస్ సంస్థ అధికారులు మరియు గ్రామస్తులు భాస్కర్ విజయాన్ని ప్రోత్సహిస్తూ, ఇతర విద్యార్థులకూ ఇది ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు.





# లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తాం!




గూడెం కొత్త వీధి సీఐ సుధాకర్

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 18 :**అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రం మీదుగా తిరిగే వాహనాలు డ్రైవర్లు లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని గూడెం కొత్త వీధి సీఐ బి సుధాకర్ హెచ్చరించారు. గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో పలు వాహనాలను ఆయన గురువారం సాయంకాలం తనిఖీ నిర్వహించి వాహన యాజమాన్లకు డ్రైవర్లకు హెచ్చరికలు జారీ చేశారు. వాహన యాజమానులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రాత్రిపూట ప్రయాణాలు తగ్గించాలని ఆయన కోరారు. ప్రస్తుతం ఏజెన్సీ ప్రాంతంలో మంచు వాతావరణం ఉండడం వలన రహదారి పూర్తిగా కనిపించడం లేదని వాహనదారులు తప్పనిసరిగా జాగ్రత్తగా వాహనాలు నడపాలని ఆయన కోరారు.

# ప్రజల సంతృప్తే పాలనకు కొలమానం

కలెక్టర్ల కానారేన్స్‌లో సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 18 :**రెండు రోజుల పాటు సాగిన రాష్ట్ర 5వ కలెక్టర్ల కానారేన్స్ శుక్రవారం ముగిసింది. ఈ సమావే శాల్లో పాలనలో వేగం, పారదర్శకత, ప్రజా సంక్షే మం, శాంతిభద్రతలు, భూవివాదాలు, విద్య, వ్యవసాయం వంటి అనేక అంశాలపై విస్త ృ తంగా, అర్థవంతమైన చర్చలు జరిగాయి. 'స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్' విధానానికి శ్రీకారం చుట్టినట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.నెంబర్లకే పరిమితం కాకుండా, ఆకస్మిక తనిఖీల ద్వారా వాస్తవ పరిస్థితిని తెలుసుకుంటానని సీఎం తెలిపారు. ప్రజల సంత ృప్తే అధికారుల పనితీరుకు నిజమైన కొలమానమని పేర్కొన్నారు. ఏప్రిల్ నుంచి సంక్షేమ క్యాలెండర్‌ను కచ్చితంగా అమలు చేయాలని నిర?యం తీసుకున్నారు.

కేంద్ర నిధులను సమర్థంగా వినియోగించడంతో పాటు అదనంగా రూ.5 వేల కోట్లు రాబట్టే దిశగా ద ృష్టి పెట్టాలని కలెక్టర్లకు సీఎం సూచిం చారు. ఉత్తమ పద్ధతులు అమలు చేస్తున్న ఆరు జిల్లాల కలెక్టర్లు తొలిసారిగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని, ఆ ఆరు ఉత్తమ విధానా లను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ఆదేశించారు. 22ఏ భూముల సమస్యల పరి ష్కారానికి స్పష్టమైన టార్గెట్ పెట్టుకుని పని చేయాలని, ఈ భూములను అడ్డం పెట్టుకుని వివాదాలు స ృష్టించే వారిపై పీడీ యాక్ట్ కింద చర్యలు తీసుకోవాలని సీఎం హెచ్చరించారు. ఏపీఐఐసీకి చెందిన 82 వేల ఎకరాల భూము లను 22ఏ నుంచి విముక్తి కలిగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విశాఖ పరిసరాల్లో భూవివాదాల్లో కొందరు రాజకీయ నేతలు జో క్యం చేసుకుంటున్నారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి ద ృష్టికి తీసుకువచ్చారు. భూ వివాదాల్లో రాజకీయ జోక్యాన్ని ఎట్టి పరి స్థితుల్లోనూ సహించవద్దని జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లకు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

పట్టాదారు పాస్ పుస్తకాలు, రిజిస్ట్రేషన్ డాక్యు మెంట్లు ఇకపై కొరియర్ ద్వారా నేరుగా యజ మానులకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉగాది నాటికి ఫ్యామిలీ కార్డుల జారీతో పాటు పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ అమలు చేయనున్నట్లు తెలిపారు.జీరో సూసై డ్స్ లక్ష్యంగా రైతులు, విద్యార్థులు, ఒత్తిడిలో ఉన్న కుటుంబాలకు కౌన్సిలింగ్ అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 28వ తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో 'ముస్తా బు' కార్యక్రమం అమలు చేయాలని నిర?యిం చారు.రాష్ట్రంలో కాంట్రాక్ట్ పనుల కోసం ఇతర రాష్ట్రాల నుంచి పెట్రోల్, డీజిల్, పరికరాలు కొనుగోలు చేయకుండా, స్థానిక వనరుల విని యోగానికి ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. దీనిపై అన్ని ప్రభుత్వ శాఖలు తక్షణమే మార్గదర్శకాలు జారీ చేయాలని ఆదేశించారు.

శాంతిభద్రతల సమీక్షలో సీఎం కీలక నిర?యాలు తీసుకున్నారు. నోటోరియస్ రౌడీలను రాష్ట్ర బహిష్కరణ చేయాలని పోలీసు శాఖకు ఆదే శించారు. అనవసరంగా చలానాలు వేసి ప్రజ లను ఇబ్బంది పెట్టొద్దని సూచించారు. సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారాలు, వ్యక్తిత్వ హననా లపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ అంశంపై మంత్రివర్గ ఉపసంఘంతో పాటు పోలీసులు, నిపుణులతో కూడిన ప్రత్యేక బ ృందాన్ని ఏర్పా టు చేయాలని ఆదేశించారు.

కన్విక్షన్ రేటు పెరగాలని, క్రైమ్ రేటు తగ్గాల న్నదే లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. తీర భద్రత కోసం తక్షణమే బోట్లు కొనుగోలు చేయాలని, వచ్చే సమావేశం నాటికి జిల్లాలోని టాప్–3 నేరాలను ఎలా కట్టడి చేశారన్నదానిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు.

ఈ సందర?గా ముఖ్యమంత్రికి 'బిజినెస్ రిఫా ర్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డును ఎకనామిక్ టైమ్స్ ప్రకటించడంపై కలెక్టర్లు, హెచ్‌ఓడీలు, మంత్రులు అభినందనలు తెలిపారు.



# సీలేరులో జిల్లా పంచాయతీ అధికారి పర్యటన



పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో అగ్రగామిగా అల్లూరి జిల్లా

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 18:**అల్లూరి సీతారామరాజు జిల్లా పన్నుల వసూల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉన్నట్లు జిల్లా పంచాయతీ అధికారి కె. పూర?చంద్రశేఖర్ గురువారం సీలేరులో విలేకరులతో చెప్పారు. ఆయన వివరాల ప్రకారం, ఈ ఏడాది నాటికి జిల్లాలో మొత్తం రూ. 416 కోట్లు పన్నులు వసూలు చేసినట్లు వెల్లడించారు.జిల్లా పంచాయతీ అధికారుల ఆదేశాల ప్రకారం, పన్నుల వసూలు పారదర్శకంగా జరుగుతున్నట్లు, స్వర? పంచాయతీ యాప్లో అన్ని వివరాలు నమోదు చేస్తున్నామని డీపీవో తెలిపారు. 26 జిల్లాల్లో అల్లూరి జిల్లా పన్నుల వసూళ్లలో అగ్రస్థానంలో ఉందని ఆయన తెలిపారు.పారిశుద్ధ్య రంగంలో కూడా జిల్లా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ప్రతీ రోజు ఉదయం 7 గంటలకు జిల్లా పరిషత్ సీఈవో, డిప్యూటీ ఎంపీడీవోలు, ఎంపీడీవోలు పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించి, ఫోటోలు నోట్ కెమెరాతో రికార్డు చేసి పంచాయతీ రాజ్ కమీషనర్‌కు పంపాల్సిందని డీపీవో తెలిపారు. అంతేకాక, ప్రతి రోజు ఉదయం 10 గంటలకు వీడియో కానారేన్స్ ద్వారా చెత్త సేకరణ, వేరు చేసే విధానం వివరించాలని చెప్పారు.అధికారి ప్రకారం, గ్రామాల్లో పారిశుద్ధ్యం కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని, అపారిశుద్ధ్యం కారణంగా రోగాలు దరిచేరనీయకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే, గ్రామ పంచాయతీల ద్వారా ప్రజలకు మంచినీరు అందించే విధానాన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు. వీధిలైట్లు, సంపద కేంద్రాలు, పార్కులు, లైటింగ్ ఏర్పాట్లు కూడా సిబ్బంది సహకారంతో వేగంగా జరుగుతున్నాయని ఆయన చెప్పారు.ప్రతి గ్రామంలో చెత్త సంపద కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రజలకు చెత్తను వేరు చేయడం, తడిచెత్త/పొడిచెత్త వేరు చేసే విధానంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కమీషనర్ ఆదేశాల ప్రకారం, చెత్త వేరు చేసి, ప్రతి నెల సుమారు రూ. 15,000–20,000 వరకు సర్దీని అమ్మకాలు జరుపుతున్నారని వివరించారు. ఈ సందర?గా డీపీవో మాట్లాడుతూ, ఈ నెల 23, 24 తేదీలలో జరిగే పెసా మహోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలనుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కార్యదర్శి పరుశురాం, సర్పంచ్ దుర్జో, ఉప సర్పంచ్ వల్లీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# పిల్లలపై ఉంచిన తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టండి




★ విద్యార్థిని విద్యార్థులతో సిడిపిఓ పూర్ణిమ

**గండేపల్లి, పెన్ పవర్ డిసెంబర్ ,18:**పిల్లలపై వారి వారి తల్లిదండ్రులు ఉంచిన నమ్మకాలను పిల్లలు ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సమగ్ర శిశు సంక్షేమ శాఖ జగ్గంపేట ప్రాజెక్ట్ సిడిపిఓ పూర్ణిమ అన్నారు. మండల న్యాయ సేవాధికారి కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధి మురారి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థినీ విద్యార్థులతో అవగాహన కార్యక్రమం స్థానిక ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగ పార్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సిడిపిఓ పూర్ణిమ, పెద్దాపురం లాయర్ బడికి రాంబాబు, మండలం న్యాయ సేవాధికారి స్థానిక మహిళా వైద్యాధికారి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనగా సిడిపిఓ పూర్ణిమ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలపై పూర్తి నమ్మకంతో ఉంటారని ఆ నమ్మకాన్ని ఉమ్ము కాకుండా గురువుని గౌరవించడంతోపాటు తల్లిదండ్రులను పూజించాలని సూచించారు. అలాగే నిర్భయంగా విద్యార్థులు పెద్దయ్యాక ఏమి అవ్వాలనుకుంటున్నారో తల్లిదండ్రులతో పాటు గురువులకు కూడా తెలియపరుస్తూ ఆ దిశగా విద్యాబుద్ధులు నేర్చుకోవాలని తెలిపారు. అలాగే బాల్యవివాహాలు తీసుకోవడం ద్వారా తలెత్తే అనారోగ్యాలతో పాటు చట్ట ప్రకారం నేరమని అన్నారు. బాల్య వివాహాలను మన రాష్ట్రం అరికట్టే దిశగా పయనిస్తుందని మనమంతా సంబంధిత అధికారులతో సహకరిస్తూ బాల్యవివాహరహిత ఆంధ్రప్రదేశ్ తయారు చేయడానికి మన వంతు కృషి అవసరమన్నారు. గ్రామాలలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరిపించిన వాళ్ళ అధికారులకు తెలియపరచాలని విద్యార్థులకు సూచించారు. మరో ముఖ్య అతిథి లాయర్ రాంబాబు మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని మహిళకు 18 సంవత్సరములు నిండి పొడిచిన కు 21 సంవత్సరం నిండి ఉండాలన్నారు. లేనియెడల బాల్య వివాహం చేసినట్లేనన్నారు. అలాగే పురుషులకు 21 సంవత్సరం నుండి 18 సంవత్సరాల కట్టే తక్కువ ఉన్న మహిళకు వివాహం చేసిన, 18 సంవత్సరముల నుండి మహిళను 21 సంవత్సరం లోపు ఉన్న పురుషులకు చేసిన బాల్య వివాహం క్రింద వస్తుందని తెలియజేశారు. పూర్తిగా మహిళలకు 18 పురుషులకు 21 సంవత్సరము నిండి ఉండాలని అలా లేని ఎడల బాల్య వివాహ చట్టం ఒప్పుకోదని తెలిపారు. అలాగే ఇటీవల మహిళలపై జరుగుతున్న అగత్యాలు చాలా దారుణమని ఇప్పటివరకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అనే నినాదాలతో ఉన్న బాలికలు నో టచ్ అనే పదాలను గుర్తుపెట్టుకుని ఎవరు టచ్ చేసిన ఊరుకోవద్దని సూచించారు. మండల న్యాయ సేవాధికారి మాట్లాడుతూ న్యాయ వ్యవస్థ పై అవగాహన కొరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ముఖ్యంగా హాస్టల్లో, పాఠశాలలు, పంచాయితీలు తదితర ప్రదేశాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు పూర్తి అవగాహన పెంపొందించుకుని నడుచుకోవాలన్నారు. అనంతరం సిడిపిఓ పూర్ణిమ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులతో గేయం ఆలపించి కార్యక్రమం ముగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్బన్ సెక్రటరీల అసోసియేషన్ అధ్యక్షుడిగా విక్రమ్.

★ ఘనంగా పట్టణ అర్బన్ అసోసియేషన్ ప్రారంభోత్సవం.




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 18.**
పట్టణంలో అర్బన్ సెక్రటరీల అసోసియేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం స్థానిక 4 వ వార్డ్ అమ్మ నాన్న కళ్యాణ మండపంలో జరిగింది. ముందుగా అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. అర్బన్ సెక్రటరీ అధ్యక్షులు గా పల్లి విక్రమ్, కార్యదర్శిగా బి.సునీల్ బాబు, ఉపధ్యక్షులు గా శ్రావణి, ప్రభుబాబు, ట్రెజరర్ ఎస్ బి సి కుమారి,పి.నాగబాబు, ఏ. నిర్మల,ఎ సురేష్, డి.సుష్మ, అర్ వేంకటేశ్వరరావు,కె రామ్ కుమర్,కమల , సురెక్క,,ప్రవిక్, పద్మ, ఝాన్సీ రాణి ఎన్నికయ్యారు. సెక్రటరీ లకు సరేనా జాబ్ షీట్లు లేకపోవడం,ప్రమోషన్ లేకపోవడంతో వంటివి ఈ అసోసియేషన్ పోరాటం చేయటానిలి అని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ జి ఓ నాయకులు గంట చంద్రశేఖర్, సురేష్, సిఐటియు నాయకులు కర్రి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్రేయపురం మండల విజ్ఞాన ప్రదర్శన




**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 18:**ఆత్రేయపురం మండలంలోని మహాత్మా గాంధీ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి విజ్ఞాన ప్రదర్శన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు పి. వరప్రసాదరావు, సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎం.జి. ఎయిడెడ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ %డ% సెక్రటరీ పి.ఎస్. రాజు మాట్లాడుతూ, విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకతను పెంపొందిస్తాయని అన్నారు.
మండలంలోని తొమ్మిది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, రెండు ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు 7 థీమ్స్‌లో ప్రదర్శించిన 65 ప్రాజెక్టులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. సుమారు 100 మంది విద్యార్థులు, 20 మంది ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల స్థాయిలో 7 థీమ్స్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన ప్రాజెక్టులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, ఎస్.వి.వి.ఎన్.ఎస్. ప్రసాద్, సైన్స్ ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది రాంబాబు, బాబీ, సి.ఆర్.ఎంలు సుధాకర్, ఆత్మారావు, జాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



ఏపీ నిట్ సంచార మిత్ర నోడల్ ఆఫీసర్, ఆచార్యులు డాక్టర్ నరసింహారావు.

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 18:**తాడేపల్లిగూడెం...సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఏపీ నిట్ సంచారమిత్ర నోడల్ ఆఫీసర్, ఈసిఈ విభాగాధిపతి డాక్టర్ నరసింహారావు బనవతు సూచించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం, భారత ప్రభుత్వ టెలి కమ్యూనికేషన్ల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏపీ టెలికం శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.రవి శంకర్ ఆదేశాల మేరకు
సైబర్ విజిలెన్స్-ఏఐ, క్వాంటం యుగంలో పెరుగుతున్న మోసాలకు వ్యతిరేకంగా రక్షణ అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఏపీ నిట్ సంచార మిత్ర నోడల్ ఆఫీసర్, ఈసిఈ విభాగాధిపతి డాక్టర్ నరసింహారావు బనవతు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని తెలిపారు. సైబర్ నేరగాళ్లు సామాన్య వ్యక్తుల నుంచి వ్యాపారులు, ఉద్యోగులు, రాజకీయ నాయకుల వరకు ఎవర్నీ వదలకుండా మోసాలకు పాల్పడుతున్నారని చెప్పారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో సందేశాలు, లింకులు చరవాణిలకు పంపుతున్నారని, పొరపాటున వాటిపై క్లిక్ చేస్తే బ్యాంకు ఖాతాలోని సొమ్ములను ఖాళీ చేస్తున్నారని చెప్పారు. మనకు తెలియని, అనవసర లింకులను క్లిక్ చేస్తే ఫోన్లు హ్యాక్ అవ్వటంతోపాటు డేటా చోరీకి గురవుతుందన్నారు. సైబర్ నేరగాళు లేనిపోని ఆశలు చూపించి నేరాలకు పాల్పడుతున్నారని, ఆశపడితే లేనిపోని అనర్థాలకు గురవ్వాల్సి ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం ఎంతవరకు అవసరమో అంతవరకే వినియోగించుకోవాలని సూచించారు. మోసాలకు ఎటువంటి అవకాశం ఇవ్వకుండా మనల్ని మనమే రక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.
సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచికి ఉపయోగించుకుంటే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని వివరించారు.
సంచార్ మిత్రగా ఎంపికైన విద్యార్థులు కే.వి.ఎస్.చైతన్య ప్రతాప్, కె.వెంకట రాజీవ్ రెడ్డి, జి.దీరజ్ మాట్లాడుతూ దేశంలో పెరుగుతున్న సైబర్ మోసాలపై ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని బాధ్యతాయుతంగా వినియోగించుకునేలా యువతకు దిశానిర్దేశం చేయాలని వివరించారు.

## కాటన్ గోదావరి ట్రోఫీకి విస్తృత ఏర్పాట్లు



కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 18:**కేరళ పడవ పోటీలను తలపించేలా ఆత్రేయపురంలో నిర్వహించనున్న సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ సంక్రాంతి సంబరాలకు అన్ని శాఖల అధికారులు పూర్తి స్థాయిలో సంసిద్ధంగా ఉండాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసారి ప్రభుత్వ సహకారంతో జాతీయ స్థాయిలో ఈ పడవ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. స్థానిక కమిటీతో పాటు ప్రభుత్వం సమన్వయంతో సంబరాలు జరగనున్నాయని చెప్పారు. డ్రాగన్ పడవ పోటీలు, ఈతల పోటీలు, ఫుడ్ ఫెస్టివల్‌తో పాటు సినీ ఆర్కెస్ట్రా వంటి వినోద కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. పర్యాటకాన్ని ప్రోత్సహించేలా ఏర్పాట్లు చేసి 'మన ఊరు %-% మన పండుగ - మన సంబరాలు' అనే భావనతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట రామన్ తాసిల్దార్ టి. రాజేశ్వరరావు మండల టిడిపి అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణ రాజు, ముదునూరి వెంకటరాజు,ముల్లపూడి భాస్కరరావు, హరిబాబు, మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## అగ్నికుల క్షత్రియులకు టిడిపి అండ గా

ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**రావులపాలెం పెన్ పవర్ డిసెంబర్ 18:**తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గంతో పార్టీకి అవినాభావ సంబంధం ఉందని, ఆ వర్గానికి తెదేపా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్పష్టం చేశారు. గురువారం రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో జిల్లా అగ్నికుల క్షత్రియ నాయకులు ఆయనను కలుసుకున్న సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వాడపల్లి ఆలయం వద్ద పినపోతు గజేంద్రుడు విగ్రహ ఏర్పాటు జరుగుతోందని తెలిపారు. వాడపల్లి దేవస్థానం పాలకమండలిలో అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన మసకపల్లి త్రిమూర్తులును ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. హోంమంత్రి అనిత సూచన మేరకు మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన శ్రీమతి అప్పల నరసకు కూడా పాలకమండలిలో స్థానం కల్పించారని పేర్కొన్నారు.
వాడపల్లి దేవాలయాన్ని నిర్మించిన పినపోతు గజేంద్రుడు అగ్నికుల క్షత్రియులేనని, అదే సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే జీవో జారీ చేశారని ఎమ్మెల్యే వివరించారు. మొంథా తుఫాను సమయంలో జిల్లాలో 28 వేల మందికి 50 కిలోల బియ్యం, ఆరు రకాల నిత్యావసర సరుకులు అందించామని, వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ.20 వేలకు పెంచినట్లు తెలిపారు. అంతర్వేది ఆలయానికి సంబంధించిన అంశాన్ని దేవాదాయ శాఖ మంత్రి వాడపల్లిలో పర్యటించినప్పుడు ఆయన దృష్టికి తీసుకువెళ్తామని అగ్నికుల క్షత్రియ నాయకులకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

## స.హ.చట్టాన్ని పంచాయితీ అభివృద్ధి అధికారులు అవగాహన కల్పించుకోవాలి




**ఏలూరు,డిశంబరు,18 పెన్ పవర్:** ఏలూరు జిల్లా పంచాయితీ అధికారి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు అప్పిలేట్ అధికారి మరియు జిల్లా పంచాయితీ అధికారి కె.అనూరాధ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగులు సమాచార హక్కుట చట్టం గురుంచి తెలుసుకోవడం తెలుసుకోవాలన్నారు. సమాచార హక్కుట చట్టం గురుంచి మీ హక్కు, చెప్పడం ప్రభుత్వం భాద్యత అనే నినాదం తో ఏలూరు జిల్లా పంచాయితీ కార్యాలయం నుండి సెయింట్ ఆన్స్ కాలేజ్ రోడ్ మీదుగా పెద్ద ఎత్తున నినాదాలు చేసుకుంటూ ప్రజలకు ఆర్టీఐ వారోత్సవాలు మీద మరియు ఆర్టీఐ మీద అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కార్యాలయ పౌర సమాచారం అధికారి జి.లీలా కృష్ణ కుమారి, కార్యాలయ సిబ్బంది తదితులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలకు 5జి స్మార్ట్‌ఫోన్లు పంపిణి



**ఏలూరు డిసెంబర్ 18 పెన్ పవర్ :** కూటమి ప్రభుత్వానికి మరింత మంచిపేరు తీసుకొచ్చే విధంగా అంగన్‌వాడీలు సమర్థవంతంగా పనిచేయాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సూచించారు. దానిలో భాగంగా వారు మరింత మెరుగైన పనితీరు చూపాలనే అభిలాషతోనే 5జి స్మార్ట్‌ఫోన్లు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన స్పష్టం చేశారు.ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 5జీ స్మార్ట్‌ఫోన్లను ఎమ్మెల్యే చంటి అంగన్‌వాడీ కార్యకర్తలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు పరిధిలోని 195 మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు 5జి స్మార్ట్‌ఫోన్లు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం కార్యదక్షతకు ఇది నిదర్శనమని, వ్యవస్థల్లో మెరుగైన పనితీరు కోసం అవసరమైన అధునాతన విధనాలను అందుబాటులో తీసుకొస్తున్నామన్నారు. త్వరలోనే అంగన్‌వాడీల కష్టానికి తగిన గుర్తింపునిచ్చే విధంగా వేతనపెంపు విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆలోచనలను అర్థం చేసుకుని, సహకారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఏలూరు సిడిపివో ఎ. పద్మావతి, సూపర్‌వైజర్‌లు బి. మంగ, కె.సత్యనారాయణమ్మ, టి. జోషి, ఎమ్. మీనాక్షి, రాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స.హ. చట్టం ఒక శక్తివంతమైన సాధనం

★ సమాచారాన్ని నిర్ణీత సమయంలో ఇవ్వాలి
★ ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్




**ఏలూరు డిసెంబరు 18 పెన్ పవర్ :** స్థానిక ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో సమాచార హక్కుచట్టం- 20 సంవత్సరాలు వేడుకలు ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం- 2005 అమల్లోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తి అయ్యిందని, ఈ రోజు ఘనంగా వేడుకలు నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వంలో పారదర్శకత, అధికారులలో జవాబు దారీతనాన్ని ప్రోత్సహించడానికి, పౌరులకు సమాచార సాధికారతను అందించడానికి ఉదేశించబడిన కార్యక్రమం అన్నారు. ఈ చట్టం అవినీతిని అరికట్టడానికి ఒక ముఖ్యమైన ఆయుధమని, అధికారులు సకాలంలో సమాచారం అందించి, పౌరులకు సంతృప్తి కరమైన సేవలు అందించాలని తెలిపారు. ఈ చట్టం ద్వారా ఎంతోమంది ప్రయోజనం పొందుతున్నారని, ఇది సుపరిపాలనకు కీలకమని తెలిపారు. అధికారులు నిర్ణీత సమయంలో సమాచారం యివ్వాలని, అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే పరిస్థితి జటిలం అవుతుందని అన్నారు. ధరఖాస్తుదారులు ధరఖాస్తు రుసుం 10 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. దారిద్య రేఖకు దిగువ కలిగిన వ్యక్తులు తమ రేషన్ కార్డును నకలును ధరఖాస్తుకు జతచేస్తే ధరఖాస్తు రుసుం చెల్లించవలసిన అవసరంలేదన్నారు. ఈ సమావేశంలో రెవిన్యూ వివిధ భాగాల ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా కొరత రాకుండా కృషి

★ కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం



**రామచంద్రపురం, పెన్ పవర్, డిసెంబర్ 18:** పంట సాగులో రైతులకు యూరియా కొరత తలెత్తకుండా వ్యవసాయ శాఖ అధికారులు, ఎరువుల వ్యాపారులు, సహకార సంఘాలు సమన్వయంతో పనిచేయాలని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అన్నారు. గురువారం రామచంద్రపురంలోని ప్రసన్న విఘ్నేశ్వర ఫంక్షన్ హాల్‌లో రామచంద్రపురం సబ్ డివిజన్ పరిధిలోని ఎరువుల వ్యాపారులు, సహకార సంఘాలతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు ఈ సమావేశంలో పాల్గొన్న వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ, దాళ్వా పంటకు అవసరమైన యూరియాను రైతులకు సకాలంలో అందించేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు ఎవరూ యూరియా కోసం ఆందోళన చెందవద్దని, అవసరానికి అనుగుణంగా విడతల వారీగా సరఫరా జరుగుతుందని తెలిపారు.

ముందుగానే పంట విస్తీర్ణం మొత్తానికి అవసరమైన యూరియాను ఒకేసారి కొనుగోలు చేసి నిల్వ ఉంచవద్దని, అలా చేస్తే నిజంగా అవసరమైన రైతులకు సకాలంలో ఎరువులు అందకపోయే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. అలాగే ప్రైవేట్ రిటైల్ ఎరువుల డీలర్ల సమస్యలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రామచంద్రపురం ఏవో మణిదీప్ మాట్లాడుతూ, సమన్వయంతో పనిచేసి ప్రతి రైతుకూ సరైన సమయంలో యూరియా అందేలా చర్యలు తీసుకుందామని కోరారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అమృత్, కె. గంగవరం ఏవో సద్గురుమూర్తి, రామచంద్రపురం డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మేకా సురేష్, ప్రసన్న విఘ్నేశ్వర సత్తి వెంకటరెడ్డి, కె. గంగవరం డీలర్, సెక్రటరీ పెదబాబు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవెల్లి శివ, వివిధ సొసైటీ సీఈవోలు తదితరులు పాల్గొన్నారు.

# అధజల్ గగరీ పుస్తకం ఆవిష్కరణ



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 18 :** పుస్తక పఠనం మనుషుల జీవితాల్లో మార్పు తేవడంతో పాటు నూతన విషయాలను నేర్చుకునేందుకు దోహదం చేస్తుందని విజయనగరం జిల్లా జవహర్ నవోదయ విద్యాలయ విశ్రాంత ఆచార్యుడు ఎం.వి. సుబ్బారావు అన్నారు. గురువారం స్థానిక జవహర్ నవోదయ విద్యాలయాలో హిందీ ఉపాధ్యాయుడు, రచయిత సత్య ప్రకాష్ సింగ్ రచించిన అధజల్ గగరీ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ప్రిన్సిపాల్ బి. సీతాలక్ష్మి, ఉపాధ్యాయులు పి. రామారావు, చక్రవర్తి, ఎం. భాస్కరరావు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీలక్ష్మీ గణపతి హెూమం



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 18 :** మండల కేంద్రమైన పెద్దాపురం పట్టణంలోని ప్రసిద్ధ మరిడమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీ లక్ష్మీ గణపతి హెూమం, గోపూజ గురువారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ గణపతిని, సంపదలకు ఆది దేవత అయిన లక్ష్మీదేవిని ఆరాధిస్తూ హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ మన భారతీయ సంప్రదాయంలో గోవుకు అతి పవిత్ర స్థానం ఉందని, వేదాలు, ఇతిహాసాలు, పురాణాలు అన్నీ గోవుకు పూజార్హతను కల్పించాయన్నారు. గోవు సర్వదేవతా స్వరూపమని, గోదర్శనం సర్వ పాపహరణమని వాటిని దర్శిస్తే సర్వ పాపాలు పటాపంచలవుతాయని తెలిపారు. హెూమం అనంతరం భక్తులకు ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, తహసీల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి, దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, వేద పండితులు ఇంద్రగంటి ప్రసాద్ శర్మ, నాగదేవర వెంకట శాస్త్రి వెంకటశాస్త్రి, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ్ ముక్త్ భారత్‌పై విద్యార్థులకు అవగాహన




**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 18 :** పెద్దాపురం పట్టణ పరిధిలోని విట్టికర్ ఎయిడెడ్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం బాల్య వివాహ్ ముక్త్ భారత్ పై విద్యార్థులకు చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి. శ్రీనివాసరావు అవగాహన కల్పించారు. బాల్య వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల కాంపెయిన్ లో భాగంగా జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, మండల న్యాయ సేవాధికార సంస్థ, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. అమ్మాయిలు 18 ఏళ్లు, అబ్బాయిలు 21 ఏళ్ళ వయసు వచ్చిన తర్వాత మాత్రమే వివాహం చేసుకోవాలని, లేకుంటే చట్టపరమైన సమస్యలతో పాటు ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098కు సమాచారమివ్వాలని, ఇది సామాజిక బాధ్యతగా ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎం. రత్నకుమారి, ప్యానెల్ అడ్వకేట్ మడికి రాంబాబు, పారాలీగల్ వాలంటీర్ నూతలపాటి అప్పలకొండ, క్రాఫ్ స్వచ్ఛంద సంస్థ సోషల్ వర్కర్ బి. లక్ష్మి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్‌లో అల్పాహారం స్వీకరించిన ఇంచార్జ్ కమిషనర్ సత్యనారాయణ

★ పేదలకు వరంగా మారిన అన్న క్యాంటీన్ పథకం



**కాకినాడ, పెన్ పవర్ డిసెంబర్ 18:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అన్న క్యాంటీన్ పథకం పేద ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా మారిందని కాకినాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. ఐదు రూపాయలకే నాణ్యమైన, హైజానిక్ మరియు రుచికరమైన ఆహారం అందించడం అన్న క్యాంటీన్ ప్రత్యేకత అని ఆయన పేర్కొన్నారు. గురువారం కాకినాడ నగరంలోని రాజా ట్యాంక్ ఆవరణలో ఉన్న అన్న క్యాంటీన్‌ను ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ కేటీ సుధాకర్‌తో పాటు ఇతర అధికారులతో కలిసి క్యాంటీన్‌కు వచ్చిన పేద ప్రజలతో కలిసి అల్పాహారాన్ని స్వీకరించారు. క్యాంటీన్‌లో అందిస్తున్న ఆహార నాణ్యత, పరిశుభ్రత, సేవలపై ప్రజల అభిప్రాయాలను కమిషనర్ నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉన్నాయా అని విచారిస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు సూచనలు సేకరించారు. అన్న క్యాంటీన్‌లో అందిస్తున్న ఆహారం పూర్తిగా హైజానిక్‌గా, రుచికరంగా ఉండటంతో పాటు పేద ప్రజలకు తృప్తికరంగా ఉందని ఆయన అన్నారు. క్యాంటీన్ సేవలను వినియోగిస్తున్న పేద ప్రజలు కూడా తమ సంతృప్తిని వ్యక్తం చేస్తూ, అతి తక్కువ ధరకు కడుపునిండా భోజనం అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్‌తో పాటు నగరపాలక సంస్థకు చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యసాధనలో అలుపెరుగని ప్రయాణం చేయాలి



ప్రముఖ సినీ నటుడు సుమన్ తల్వార్

**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 18:** విద్యార్థులు తమ లక్ష్యసాధనలో ఎలాంటి అలసటకు లోనుకాకుండా నిరంతర ప్రయాణం చేయాలని ప్రముఖ సినీ నటుడు, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత శ్రీ సుమన్ తల్వార్ పిలుపునిచ్చారు. గురువారం లక్ష్మీనారాయణ నగర్‌లోని ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో నిర్వహించిన విద్యార్థులతో ఆత్మీయ పరిచయ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్, ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదిత్య డిగ్రీ కళాశాలల్లో పాఠ్యాంశాలతో పాటు సేవా కార్యక్రమాలు, భాష, సాహిత్య, కళారంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. కళలు మానసిక ఆనందాన్ని పెంపొందించడంతో పాటు ఒత్తిడిని తగ్గిస్తాయని అన్నారు. ఆదిత్య విద్యాసంస్థల్లో చదివిన అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు సినీ రంగంలో ఉన్నత స్థాయికి చేరుకున్నారని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సినీ హీరో సుమన్ తల్వార్ మాట్లాడుతూ, తన విజయానికి ప్రధాన కారణం తల్లిదండ్రులు, గురువులేనని పేర్కొంటూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన జీవితంలో ఎదురైన విజయాలు, అపజయాలను విద్యార్థులతో పంచుకున్నారు. అన్నమయ్య చిత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామిగా చేసిన పాత్ర ద్వారా తనకు లభించిన గౌరవాన్ని గుర్తు చేశారు. విద్యార్థులు తల్లిదండ్రులను, గురువులను గౌరవిస్తూ లక్ష్యసాధనలో నిబద్ధతతో ముందుకు సాగాలని సూచించారు. ఇంత చక్కటి విద్యా వాతావర ణాన్ని కల్పిస్తున్న ఆదిత్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా హీరో సుమన్ తల్వార్‌ను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖాధిపతి టీ. తేజేశ్వరరావు, అధ్యాపకులు డి. అశ్విని, కె. సుభాషిని, ఇతర అధ్యాపకులు, అభిమానులు, డిగ్రీ మరియు పీజీ కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీడీ కాలనీలో సిసి రోడ్డు పునర్నిర్మాణ పనులు



**ఏలూరు డిసెంబర్ 18 పెన్ పవర్:** 28వ డివిజన్ బీడీ కాలనీ గట్టు నుండి జంగారెడ్డిగూడెం వెళ్ళే ప్రధాన రహధారికి అనుసంధానంగా ఉన్న సిసి రోడ్డు పునర్నిర్మాణ పనులను ఎమ్మెల్యే బడేటి చంటి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుదని అన్నారు. రానున్న రోజుల్లో ప్రాధాన్యతాక్రమంలో ఏలూరు నగరంలోని రహదారులన్నింటినీ అభివృద్ధి చేస్తామని అన్నారు. నాబార్డ్ నిధులు కోటి 60లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ఈ రోడ్డు నిర్మాణం వల్ల బీడీ కాలనీ గట్టు నుండి జంగారెడ్డిగూడెం వెళ్ళే ప్రధాన రహధారికి అనుసంధానం తో కాలనీ వాసులకు మార్గంలో ప్రయాణం సాఫీగా సాగుతుందన్నారు. నాణ్యతా ప్రమాణాలలో ఎక్కడా లోపం లేకుండా పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆయన ఆదేశించారు. ఈ ప్రాంతం నగరపాలక సంస్థలో విలీనం అయిన తర్వాత ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అన్నారు. ఈక్రమంలో తానే స్వయంగా డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్‌ను కలిసి సమస్యను వివరించానని, ఈ విషయంలో తక్షణం స్పందించిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ నాబార్డ్ ద్వారా నిధులు మంజూరుకు ప్రత్యేక చొరవ చూపారన్నారు. ఇందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిత్యం అభిలాషించే రహదారుల అభివృద్ధికి తాను విశేషంగా కృషిచేస్తున్నానన్నారు. రానున్న రోజుల్లో అవసరమైన ప్రాంతాల్లోని రహదారులను ప్రాధాన్యతాక్రమంలో అభివృద్ధి చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, డిప్యూటి మేయర్లు, కార్పొరేటర్లు, పంచాయితీ రాజ్ ప్రాజెక్ట్ డిఈ సురేష్, టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, కార్యదర్శి రెడ్డి నాగరాజు, కో - ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు కీలకం

ఎమ్మెల్యే బండారు సత్యనందరావు

**రావులపాలెం పెన్ పవర్ డిసెంబర్ 18:** ఇంటింటికి ఒక పారిశ్రామికవేత్త తయారవ్వాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. మండలానికి 50 నుంచి 100 మంది పారిశ్రామికవేత్తలు ఎదిగితే మరింత మందికి ఉపాధి లభించి ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఎంఎస్ఎంఈ స్థాపనపై కొత్తపేటలో నిర్వహించిన అవగాహన సదస్సులో డీఆర్‌డీఏ పీడీ ఇంచార్జ్ ఆది తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు.

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు కీలకం

పెన్ పవర్ %-% కొత్తపేట ఇంటింటికి ఒక పారిశ్రామికవేత్త తయారవ్వాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. మండలానికి 50 నుంచి 100 మంది పారిశ్రామికవేత్తలు ఎదిగితే మరింత మందికి ఉపాధి లభించి ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఎంఎస్ఎంఈ స్థాపనపై కొత్తపేటలో నిర్వహించిన అవగాహన సదస్సులో డీఆర్‌డీఏ పీడీ ఇంచార్జ్ ఆది తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు.




సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్రంలోనే తొలిసారిగా రావులపాలెంలో గైడెన్స్ సెల్ ఏర్పాటు చేశామని, పరిశ్రమల స్థాపనలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యాలయంలో నలుగురు యువ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని చెప్పారు. డ్వాక్రా మహిళలు స్వయం ఉపాధిలో ముందున్నారని, కొత్త డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసుకుంటే రూ.15 వేల ప్రోత్సాహకాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు. మహిళలకు 35 శాతం, ఎస్సీ మహిళలకు 45 శాతం సబ్సిడీతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్తృత ప్రోత్సాహం ఇస్తున్నాయని పేర్కొన్నారు. టెక్నాలజీ, మార్కెటింగ్, సర్వీస్ రంగాలపై దృష్టి సారించి వినూత్నంగా పరిశ్రమలు ప్రారంభించాలని సూచించారు. వచ్చే జనవరి 11, 12, 13 తేదీల్లో ఆత్రేయపురంలో డ్రాగన్ పడవ పోటీలు, లొల్ల లాకుల వద్ద ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు తెలిపారు. స్టాల్స్ ఏర్పాటు చేసుకునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్న కంబాల

★ అన్నసంతర్పణ కార్యక్రమానికి 500 కిలోల బియ్యం విరాళం..



**కోరుకొండ, పెన్ పవర్, డిశంబర్ 18:** కోరుకొండ గ్రామం బజారు సెంటర్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద గురువారం నిర్వహించిన, అన్న సంతర్పణ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలిత ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు తీన్మార్ డప్పులతో, పూలు జల్లుతూ, స్వాగతం పలికి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అలయంలో స్వామివారిని దర్శించుకుని, పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అన్నసంతర్పణ కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు 500 కిలోలు బియ్యాన్ని విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుకొండ తన సొంత గ్రామం లాంటిదని, ఇక్కడ ప్రజలకు ఏ అవసరం వచ్చిన, సహాయం చేయడానికి తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానన్నారు. ధర్మ పరిరక్షణకు హిందువులందరూ కలిసి కట్టుగా పోరాటం చేయాలన్నారు. ఇతర దేశస్తులు మన దేశంలో చొరబడి, అన్నతమ్ముల్లాగా కలిసి ఉంటున్న, మన మధ్య చిచ్చు పెట్టి విడదీయాలని ప్రయత్నాలు చేస్తున్నారని, అటువంటి చర్యలను గ్రహించి, మనమందరం బలంగా నిలబడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, ఆలయ కమిటీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ అనుభవజ్ఞులు కింజరపు రామ్మోహన్ నాయుడు.

మాజీ మునిసిపల్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ అధ్వర్యంలో జన్మదిన వేడుకలు.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 18.** ప్రస్తుత రాజకీయాలలో అనుభవజ్ఞులు బహుముఖ ప్రజ్ఞాశాలి రాజకీయ దురంధరుడు కేంద్రమంత్రి గింజలకు రామ్మోహన్ నాయుడు అని రాష్ట్ర విప్, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.

గురువారం స్థానిక 17వ వార్డు లో కేంద్ర మంత్రివర్యులు కింజరపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకల్లో భాగంగా మాజీ మునిసిపల్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఏర్పాటు చేసిన భారీ కేక్ కటింగ్ చేసి ప్రారంభించరు. అనంతరం పుట్టినరోజు సందర్భంగా మెగా మెడికల్ క్యాంపు ని ప్రారంభించి వైద్య పరీక్షలను పరిశీలించారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల గుండెల్లో నిలిచిపోయే స్థానం కలిగిన రాజకీయ నాయకులలో ఒక్కరిగా రామ్మోహన్ నాయుడు నిలిచారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కేంద్ర స్థాయిలో సేవలు మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు ఆయన మొదటి స్థానంలో నిలుస్తారని ఆయన అన్నారు. ఈ వేడుకలు ఘనంగా నిర్వహించిన గొర్రెల శ్రీధర్ వాళ్ళ టైం ను ఎమ్మెల్యే అభినందించారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com